Regd No. N. 45 / M 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౪ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ భాద్రపద బ॥ ౧౮ (౨౪-౧౨-౧౩౪౯ఫ.) సోమవారము సంచిక ౭౨

డాకారులో దిగుటకై డిగాలు విఫలయత్నము

జిబ్రాల్టరుపై ఫ్రెంచివిమానాల దాడులు

ఇటలీ, జర్మనీ, జపానుల ఒడంబడిక

నవ్యసృష్టికి త్రిమూర్తులు

జర్మని, ఇటలీ, జపానుల ౧౦ఏండ్ల ఒడంబడిక

సెప్టంబరు ౨౭వ తేదినుండి ౨౮వ తేదివరకు వచ్చిన వార్తలలో ముఖ్యతమమైనవార్త యొకటిగలదు- జర్మనీ, ఇటలీ, జపానులు ౧౦ఏండ్ల ఒడంబడిక నొకదానిని కుదుర్చుకొనినవి- దానిపై జర్మనీ ప్రధాననగరమగు బర్లినులో జర్మనీ,ఇటలీల విదేశాంగమంత్రులును, బర్లినులోనుండు జపానురాయబారియు సంతకములు పెట్టినారు-

ఐరోపాఖండ నవ్యసృష్టికి జర్మనీఇటలీలను, ఆసియా ఖండనవ్యసృష్టికి జపానున్ను నాయకత్వమువహించి పనిచేయుట ఆముగ్గురును అంగీకరించిరి మరియు ఇంకను బ్రిటనుతో యుద్ధములోగాని, చైనాజపాను యుద్ధములోగాని చేరియుండని ఏరాజ్యమైనను తమలో ఎవరిమీదికివచ్చినను, తక్కినవారలు వచ్చిచ్చియు సేనలనిచ్చియు, రాజకీయార్థికారములనిచ్చియు తోడ్పడుటకును అంగీకారముకుదిరెను ఈఒడంబడిక ఇప్పటికే ఈముగ్గురితో ఒకరితోవొకరికిగాని, రష్యాకునుఉండే ఒడంబడికలను ఏమాత్రము మార్చదు. ఈఒడంబడిక ౧౦ ఏండ్లు అమలులోనుండును. ఆటుపిమ్మట మరలఇదేఒడంబడికను క్రొత్తగా ఆమోదించుకొనవచ్చును, ఈఒడంబడికవల్లఅమలుకలుగవలెనో విశేషాంశములను నిర్ణయించుటకై ముగ్గురిప్రతినిధులుచేరిన ఒకఉపసంఘమునియోగించబడును ఈఒడంబడికపై సంతకములు చేయుచుండినపుడు హిట్లరుగారు సమక్షములోనుండిరి ఈఒడంబడికయొక్క అంతరార్థము బర్లిను రేడియోలో ఇట్లుచెప్పబడినది- "ఇపుడు జరుగుచున్నయుద్ధము ఇతర ప్రాంతములకు వ్యాపించకుండునట్లును, ఎక్కువకాలము జరుగకుండునట్లును అపుటకై జర్మనీ ఇటలీలు జపానుతో ఒడంబడిక గావించుకొనినవి-

ఈఒడంబడిక ఇపుడు క్రొత్తగా బయటికి చెప్పబడినను అంతరంగికముగ జర్మనీ, ఇటలీలతో జపాను ౧౯౩౬సం॥రమునుండియేకలిసిపనిచేయుచున్నట్లును, అందువల్లనే అమెరికా తనకాకాబలమును వృద్ధిచేసికొనదలచినట్లును అమెరికావిగ్రహజ్ఞులు చెప్పుచున్నారు-

యుద్ధములో భారతదేశసహాకారముచేయించుటపై న్రాయిగారివిధి

దీనికిని గాంధిగారి కోరికకును మైత్రి ఎట్లు?

ఇండియామంత్రిగారి ఆక్షేపణ

లండను నగరమందు "ఓవర్సీసు లీగ్" సమక్షములో ఇండియా సెక్రటరీ ఆఫ్ స్టేట్ అగు శ్రీ అమెరీగారు సెప్టంబరు ౨౫వ తేదినాడు ఉపన్యసించినపుడు యుద్ధములో బ్రిటిషువారికి భారతదేశమునుండిచేరిన సహాయమును మెచ్చుకొని భారతదేశముయొక్క క్షేమముకొరకు ఈయుద్ధము ఉపయోగించుమనిచెప్పిరి గాంధిమహాత్ముడు దేశములో కాంగ్రెసు యుద్ధప్రతికూల ప్రచారముచెయుటకై కోరుచున్న హక్కువిషయమైతమ అభిప్రాయమునుకూడ చెప్పిరి ఆ ఉపన్యాసమందలి ముఖ్యభాగములిట ఉదహరించబడుచున్నవి

న్రాయిగారి సూచనను కాంగ్రెసునాయకులు నిరాకరించినందులకును భారతదేశముయుద్ధప్రయత్నమున తోడ్పడుటకును, భావిరాజ్యాంగ విధానాభివృద్ధికై తోడ్పడ నిరాకరించినందులకును నేను నాహృదయపూర్వకముగా విచారపడుచున్నాను నిజమైన బాధ్యతను నిర్వహించు నవకాశమునవారు నిరాకరించినందులకుగూడ విచారపడుచున్నాను అహింసపై నాధారపడు సహాయ నిరాకరణపద్ధతి, గాంధిగారి సలహాప్రకారము అనుసరించులేమని వారు గ్రహించినారు అనగా యుద్ధమునందును, దౌర్జన్యముపై నాధారపడు నిశ్చితపద్ధతియందును తోడ్పడ నిరాకరించుచున్నారు- గాంధిగారి యుద్ధప్రతికూల విశ్వాసము హృదయపూర్వకమేయని నేను సంపూర్ణముగా నంగీకరింతును- కాని యిప్పుడు సమస్యయేమనగా, ఈ అభిప్రాయములను ప్రజలలో వ్యాపింపజేయుటకు తనకును కాంగ్రెసువారికిని అధికారము కావలెనని కోరికయును, యుద్ధనిర్వహణమునందు బ్రిటిషుప్రభుత్వము వారికి యిబ్బందులు కలిగించనని స్వయముగా వారు చేసిన ప్రకటనకును నాకు సమన్వయము చేయగలరా?

ఈవిషయములు ఆయన లిన్‌లిత్గో ప్రభువుతో చర్చించుచున్నారు ఫలితమేమిజరుగునో యిప్పుడు నేనుచెప్పజాలను కాని గాంధిగారి అభిప్రాయములకును, భారతదేశ క్షేమమునకును కారణభూతమగు ఈపోరాటమునకును యావచ్ఛక్తి [illegible]

బాల్కనుప్రాంతపు వ్యవహారాలు

గ్రీసుకు రుమేనియాగతి పట్టునా

బర్లినునగరపు ఒక నాజీపత్రికలోని ఒకవ్యాసంలో హంగెరీలోయూదులకు సంబంధించిన శాసనములు రుమేనియాలో వాటివలెలేవనియు హంగెరీవిషయములో రుమేనియా ననుసరించవలెననియు, నాజీ జీవనసూత్రములను సేవింతెననియు, ట్రాన్సిల్వేనియాను ఆక్రమించుకొనుటలో హంగెరీ ఎంతతొందరపాటుచెందెనో అంతకొందరను జర్మనీకోరికలను తీర్చువిషయములోకూడ చూపవలెననియు ——వ్రాయబడినది. ఇదిహంగెరీయొక్క యింటివ్యవహారాలలో జర్మనీ మొదటిసారి వ్రేలుపెట్టుటయని హంగెరీ ప్రధాననగరమగు బుడాపెస్టులో ముఖ్యులు తలచుచున్నారు

రుమేనియా

రుమేనియాలో ఆన్టొనెస్కూగారి ప్రభుత్వవిధానములో ఆరు ముఖ్యాంశములున్నట్లు ఆప్రభుత్వ ప్రచారశాఖమంత్రి ప్రకటించినాడు ౧ రుమేనియారాజ్యపాలన వ్యవస్థను వాస్తవిక పరిస్థితులనుబట్టి సంపూర్ణముగా మార్చివేయవలెను ౨ ఇటలీ, జర్మనీల కనుకూలముగా పాలన సాగవలెను ౩. దేశములో ఒక్క రాజకీయ పక్షమే యుండవలెను ౪. వ్యవసాయము ప్రధానముగా నుండవలెను ౫ అల్పసంఖ్యాకులను సెమిటిక్ లెగివారు, ఆర్యులు అను రెండుతెగలుగ విభజించి ఇపుడున్న అంతర్జాతీయపు ఒడంబడికల ప్రకారము వారలవివాదములను పరిష్కరించవలెను, ౬ ప్రజలకు పరిపాలనాబాధ్యతను అంతకంతకు ఎక్కువచేయుచుండవలెను

రష్యా బెదిరింపు

రుమేనియా సరిహద్దులవద్ద రష్యావారు విమానాశ్రయములను పెంచుచుండుటవల్ల రష్యారుమేనియానుండి ఇంకా కొంతభూమిని లాగుకొనవచ్చునని వదంతులు పుట్టినవిగాని రష్యావారికి ఉద్దేశమేదియు లేదని మాస్కో రేడియో ఖండన ప్రకటించబడినది!

[illegible] సహాయముచేయుటకు [illegible] న్రాయిగారి అభిప్రాయములకును అనుకూలముగ [illegible] కలుగునని కోరుచున్నారు

బల్గేరియా

బల్గేరియా సేనలు, గతమాసము డోబ్రుజాలో శేషించినభాగములను సెప్టంబరు ౨౫వ తేదినాడు ఆక్రమించినవి-

గ్రీసు

జర్మనీ విదేశాంగమంత్రి రిబ్బెన్‌ట్రాప్‌గారు ఇటలీప్రధాననగరము రోముకుపోయి ఇటలీవిదేశాంగమంత్రి సియానోగారితోను, ముసోలినిగారితోను సంభాషించినసంగతి గతసంచికలో చూచియుందురు. ఆసంభాషణలఫలితముగా రోంనగరములో బల్గేరియా, యుగోస్లావియా, గ్రీసుల ప్రతినిధులతో కొంతబాల్కను సభను జరుపుటకు నిశ్చయించబడినట్లు ఒకవదంతియున్నది- ఈసమావేశముయొక్క పరమోద్దేశ్యము గ్రీసుపై జర్మనీ ఇటలీల అధికారము, పలుకుబడిని ఉండవలెననియే- ఇటలీవారు బల్గేరియాను గ్రీసునుండి ఈజియన్ సముద్రములో ఒకరేవును కోరవలసినదని పురికొల్పుచున్నారు ఇట్లే యుగోస్లావియానుకూడ గ్రీసుమీదికి పురికొల్పుచున్నారు-ఇట్లె కాని బల్గేరియా ఇంతవరకు గ్రీసునుండి భూభాగాలను కోరుచుండలేదు, ఏదిఏమైనను ఆల్బేనియా నాయకులను కొందరిపై గ్రీసుప్రభుత్వమువారు నిర్బంధవిధానము నవలంబించుచు [illegible] అవకాశముగగొని, ఇటలీవారు ఆల్బేనియాప్రజలను గ్రీసుపైకి రెచ్చగొట్టు ప్రచారము చేయుచున్నారు-

ఫిన్లెండుగుండా జర్మనీల ప్రయాణము

నార్వేకు సెలవుపై పోవుచున్న జర్మనీసేనలు ఫిన్లెండుగుండా జర్మనుఅధికారులయొక్కయు [illegible] ఫిన్లెండు అధికారులు సెప్టంబరు ౨౪వ తేది ప్రకటించినారు- ఇట్లు జర్మనుసేనలను పోనిచ్చుట ఫిన్లెండు తటస్థ్యమునకు భంగకరమని తమపక్షమున ఆక్షేపణ తెల్పవలెనదిగ బ్రిటిషు ప్రభుత్వమువారు ఫిన్లెండులో హెల్సింగు ఫార్సునందుంటే [illegible]

బ్రిటను జర్మనీలయుద్ధము

ఈ యుద్ధములో ప్రతిరోజూ బ్రిటనుపై జర్మనువిమానాలును, జర్మనీవారి స్థలాలపై బ్రిటిషువిమానాలను తిరిగి బాంబులువేయుచున్నవి- జర్మనువిమానాలు ఉదయం మధ్యాహ్నం, రాత్రిదాడులు చేయుచున్నవి-ఈదాడులచే జనులనేకులు మరణించుటయు, గాయపడుటయు జరుగుచునేయున్నవి-ఇండ్లు నాశనమగుచున్నవి- ఆస్పత్రులపైనను విద్యార్థుల వసతిగృహాలపైనను బాంబులు పడుచున్నవి లండనుపై రోజూతప్పకుండా దాడులు జరుగుచున్నవి-బ్రిటిషువారి శతఘ్నులను, పోరాటపు విమానాలను జర్మనువిమానాలపై దెబ్బలువేయుచున్నవి-

ఉభయపక్షాల విమానాల నష్టాలిట్లున్నవి

తేది		జర్మనీ	బ్రిటను
సెప్టంబరు	౨౩	౧౧	౧౧
,,	౨౪	౫	౪
,,	౨౫	౨౬	౪
,,	౨౬	౩౧	౫

జర్మనీపై బ్రిటిషువిమానాలు రాత్రివేళల తిరుగుచున్నవి-ప్రతిరోజూ జర్మని ప్రధాననగరమగు బర్లినుపై బాంబులువేయబడినవి-బర్లినుపైకి ఈవిమానాలు అర్థరాత్రివేళల చేరుచున్నవి-

స్పెయిను-జర్మనీల సంభాషణలు

స్పెయిను దేశీయాంగమంత్రి సూనెర్ గారు సెప్టంబరు ౨౮వ తేదిరాత్రి రిబ్బెన్‌ట్రాపుగారితోను, సెప్టంబరు ౨౫వ తేది హిట్లరుగారితోను బర్లిను నందు సంభాషించిరి ఆసమయమందు రిబ్బెన్‌ట్రాపుగారు అక్కడనేయుండిరి స్పెయినును యుద్ధంలో జర్మనీ, ఇటలీలపక్షంలో దించుదమని మాస్తే, స్పెయిను సైనికసహాయంచేసే స్థితిలోలేదు దానిపని ఫ్రాంకోగారితో పోరాటంతోనే డీలాపడిపోయినది. ఇంకోసంగతి ఏమంటే స్పెయినుకు కావలసిన ధాన్యాన్ని అమెరికానుండి తెప్పించుకోవలసియున్నది ఆటువంటప్పుడు స్పెయిను జర్మనీ, ఇటలీల పక్షాన బహిరంగా బ్రిటనుపై కత్తిదూయుటకు అమెరికా సహిస్తుందా? అమెరికావారు అట్లుచేయుటవలదని స్పెయినుకు హెచ్చరిక చేస్తూనేఉన్నారు, పనామాలోనే అమెరికాఖండపు రాష్ట్రాలలోని నేషనల్ అసెంబ్లీవారు సెప్టంబరు ౨౫వతేది ఇట్టితీర్మానాన్నే ఆమోదించియున్నారు స్పెయినుకును ఫ్రాన్సుకును మధ్యసరిహద్దును సవరించు విషయంలోను ఫ్రెంచివారి ఉత్తర ఆఫ్రికాలోని భాగము పూర్వము స్పెయినుదికనుక ఇప్పుడుతిరిగి స్పెయినుకురావలసినదను కోరికవిషయంలోను సూనెర్ గారు సంభాషించినట్లు చెప్పుకొనుచున్నారు

మరొకప్రతినిధికి ఆదేశముపంపినారు- నార్వేకు జర్మను సేనలను సామగ్రిని పోనిచ్చుటకు ఫిన్లెండువారు జర్మనీ శాసనసభయగు "రీష్" యొక్క ప్రతినిధితో సెప్టంబరు ౨౫వ తేదినాటికే ఒప్పుకొనియుండిరి-

రుమేనియాసేనల విడుదల

రుమేనియా ప్రభుత్వమువారు తమసేనలలో ప్రస్తుతము రం మందిని సేవపనినుండి విడుదలచేసి సేద్యపుపనులకు పంపించుటకు ఆజ్ఞగావించినారు- గతమాసములో ౨౦వేలమందిని విడుదలచేయబడిరి-

కాంగ్రెసు - సంస్థానములు

స్వరాజ్యము! (బ్రిటిషుఇండియాలో)

బాధ్యతాయుత ప్రభుత్వము!! (సంస్థానములలో)

ఈస్వాతంత్ర్య శంఖారావము భారతదేశమునకు చెందిన దేకదా! అయినచో సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరముయెడ అఖిలభారత కాంగ్రెసువారి వైఖరియెట్లు, ఏరూపమున మారుతూవచ్చినది, సంస్థానములయెడ కాంగ్రెసువారి భావికార్యక్రమమెట్టిది—మొదలగువిషయములు చారిత్రికదృష్టితో విపులముగాచర్చించి పరిష్కరింపబడినది.

గ్రంథకర్త—(వెనుక అఖిలభారత కాంగ్రెసుకార్యవర్గసభ్యులును, అఖిలభారతసంస్థాన ప్రజామహాసభాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులునగు)

శ్రీ॥ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

వెల ఆరు అణాలు

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

ప్రౌఢావివాహాల ఉపకారము

కాలంమారితే మనమున్నూ మారవలెను.

ప్రపంచమందు మార్పు మార్పు ప్రకృతిసిద్ధముకాన, ధర్మము, దేశకాల పాత్రానుల ననుసరించి మార్పుకొగినదిగాదా! పూర్వకాలమందు అట్లుమార్పుబడలేదా? సూర్యచంద్రాదుల ఉదయాస్తమాది ధర్మములుమాత్రమే స్థిరములు, అవి కాలబాధితులు కావని చాలమంది ఊహ! ఇవియు ప్రళయమునందొకప్పుడు మార్పునొందక తప్పుటలేదు. ఇట్లుండగా సాంఘిక ధర్మములెట్లు మార్పులందక నిలిచియుండును! సంఘము ప్రకృతి సిద్ధముగా జడపదార్థముగాదు. చైతన్యముగలది! జీవరాశికి పరిణామస్థితి సహజము సాంఘికాచారములే ధర్మములనబడుచో వాస్తవములనేక పరివర్తనములకు లోనైనవి. మనపురోహితులే ఇందులకుతార్కాణములు.

భారతమునయందొకప్పుడు స్త్రీలకు స్వైరవిహారముండెడిది. దానినిరద్దుపరచి శ్వేతకేతుడు వివాహనిర్ణయమేర్పరచెను. పాండుపుత్రులకాలమందు స్త్రీలకు నియోగధర్మముండెడిది! నేడది రద్దుకాబడినది? విశ్వామిత్రునికాలమున నరబలియుండెడిని. అది నేడంగీకారమైనది. హరిశ్చంద్రునికాలమున నరస్త్రీక్రయాధికార ముండెడిది. నేడది గర్హనీయమైనది. ఒకప్పుడు శ్రాద్ధకర్మలందు బ్రాహ్మణునకు మాంసాహారముండెడిది నేడది నిషిద్ధమైనది. కొంతకాలము సహగమనమే పతిభక్తికి తార్కాణమైనది. నేడది శాసనరూపముగా రద్దుపరుచబడినది?

వేదకాలమునందు, పౌరాణికయుగమునందు ఆటుపిమ్మటనుగూడ పలుధర్మములు కాలానుగుణ్యముగా నిట్లే మార్పుజెందినవి. ఇట్టిధర్మములమార్పు వ్యాస, విశ్వామిత్ర, వసిష్ఠ, పరాశరాది మహాఋషిపుంగవులే వారివారికాలములందొనరించిరి. నిర్మత్సర, నిష్కళంకులగు మహామహులచే ధర్మములవైనమార్పునర్పులు. అంతఃకరణశుద్ధి స్వార్థరహితబుద్ధిగలిగి యేదిధర్మమని నిర్వచింపబడుచుండెనో ఆకాలమునకదియే ధర్మమై విరాజిల్లెను. నేటివృష్టితో నాటిధర్మము లవిమర్శించుట అసమంజసము నాటిధర్మశాస్త్రములతో నేటికాలమును బంధించుట సాహసము. కాన పూర్వాచారములందున్న ప్రీతిచేవానిసేపట్టుక ప్రాకులాడుట నిష్ప్రయోజనమేకాకుండ నిరర్థకముగూడాను, నేటిసంస్కర్తలను, ఈసనాతన మహాశయులొప్పుకొనరు, కానఈ పండిత ప్రతిఘటనవలన ధర్మస్వరూపము జనించుటకు కొలదికాలముమాత్రమే విక్కువస్తును

ఇదిసహజము. కాని కాలప్రవాహమును నిరోధించు సాహసమెవరికిలేదు. ఇది అప్రతిహతము నేటిమహాత్ముల, మనసనాతనవాదులు నాస్తికులనియు, ఆంగ్లవిద్యావివేక మాత్రులనియు, తలచుటచాల శోచనీయము. ఆచారములు, సాంఘికకట్టుబాట్లు మనుష్యులకొఱకుగాని వానికొఱకు మనుష్యులుగారు! ఒకవేళ మనుష్యులేవాని నిమిత్తము సృష్టింపబడిన, నేటివరకిన్ని మార్పులు రాకుండెడివి. వేలవర్షములక్రితము మనుష్యుడే విధానముగా ఉండెనో నేడాలాగే ఉండితీరును.

అన్ని సమస్యలకు మూలసమస్య ఇదియే ప్రతిసంఘ నిర్మాణనిర్మూలనములకు హేతువు, ఎప్పటివరకైతే వివాహవిధానము సంస్కరింపబడదో అంతవరకు జాత్యున్నతి అసంభవము నేటి సాంఘిక, ఆర్థికదుస్థితికి మూలకారణము అతిబాల్యవివాహమనుట అతిశయోక్తి కానేరదు. నేటి సనాతనవాదులు పరిస్థితినిగమనించక తమ మతమే తాముగిరిగి ఎండిన్, కాయలరీతపట్టుక కూర్చున్నారు. ఐనవీరునిదర్శనముగా చూపించుశ్రుతిస్మృతులు వీరికి తగుచేదోడొసంగవు. వర్ణాశ్రమ ధర్మములందు విశ్వాసములేని సనాతనాది లేనేలేదు. ఐతే, నేడు వీటికనుగుణ్యముగా ఎంతవరకు నడచుచున్నారో మాతము. బ్రహ్మచర్యాశ్రమము నిగత మూడాశ్రమముల పునాది. ఒక్క గృహస్థాశ్రమమే సంతానోత్పత్తికి ప్రత్యేకింపబడెను. నేడు ధర్మార్థ కామమోక్షములకై వివాహముల నావశ్యకమువచ్చినా చేసికొనుచున్న సనాతనవాదుల చూపగలను. బ్రహ్మచర్యాశ్రమమునకు కాలపరిమితికలదా? ౧౨-౧౬ వత్సరములకే బ్రహ్మచర్యాశ్రమము పరిమితి కానా ఏమి.

ప్రతి స్త్రీ పురుషునకు నియమితకాలమువరకు బ్రహ్మచర్యవ్రతము సల్పుట ఆవశ్యకము. ఈకాలములో వారివారి భావిజీవనములందక్కరకు వచ్చు విషయములు నేర్చుకొనుట తప్పనిసరి. కాని నేటి అతిబాల్యవివాహముల బారింబడి స్త్రీ పురుషులు తమ జ్ఞానాభివృద్ధిని చంపుకొనుచున్నారు. ఇంతియేకాదు మనదేశమందు నేడుజరుగుచున్న బాలింతలు పిల్లలఅకాలమరణములుగూడ వీటిమూలముననే ప్రస్తుతము ౧౨ నుండి ౧౬ సంవత్సరముల వయస్సుగల నారీమణుల అకస్మికమరణముగూడ సంభవించుచున్నది.

'Indian woman is becoming old while her Europeon sisters are in their bloom of life'

అన్న మార్గరెట్ లోకపుడు సత్యమే నడిచెను-అతిబాల్యవివాహములవలన యుక్తవయస్సువచ్చి అవయవపుష్టి కలుగకపూర్వమే గర్భోత్పత్తిగలిగి పిల్లలప్పుడే పిల్లలతల్లులు కావలసివచ్చుచున్నది. దీనికి సనాతనులు వివాహమునకు బోషోసనకార్యమునకు మధ్యవ్యవధి కలదంటారుకాని అదీ ౧-౨-౧౨ఎంట్లకేగా! జనాభాఅధికార్లు పునస్సంధాన మందిరమునుండి శ్మశానవాటికకు పోవు స్త్రీలసంఖ్య చాలగలదని నిరూపించినారు. ఇది వాస్తవము.

ఈ అతిబాల్యవివాహముల మూలమున స్త్రీలోకములోని సుహందాశయము నశించుచున్నది. వారిలోని లలితకళలు ఇందుమూలమున మూలబడుచున్నవి. వారేమైన ఇతరుల పైన ఆధారపడి ఉండవలసినవారగుచున్నారు ఇంతియేకాక వీరి సోమరితనముచే అధిక ఆర్థిక దుస్థితి తటస్థించినది. ఈవివక్షతలేని వివాహములచే అధికోత్పత్తియేగాక, దుర్బలసంతానము, అంగవిహీనులు కలుగుచున్నారు. ఒకవిదేశీయకృషికుని సమానము మన (౫)రు కృషిసల్పకావలయును. విద్యాగంధమునకవకాశము లేమిచేసి వీరిబాధ్యత వీరు నెరవేర్పలేక పోవుచున్నారు. ఎన్నడు ఈబాల్యవివాహములపై మూఢవిశ్వాసము నశించునోక దాతని చేతులుముడుపుతూ కూర్చుండుట అవమానకరమేయగును. ఏవనిగూడ తినంతతానేకానేరదు. వెనుక ఏమహాశయులు ప్రభుత్వము నడుపు అంగముతైయుండిరో వారికి నేడు వ్యవహారోందు లన్ని కోరగలిగిరి. ప్రస్తుత బాల్యవివాహ నిషేధశాసనములు నిరుపయోగముగుచున్నది. ఇతర క్రిమినలుకేసులవలెనే ఏటిరిగూడ ప్రభుత్వము వారు శిక్షాస్మృతిము ఉపయోగించనౌను. కుటుంబపోషకుడు కష్టలభించిన బాసుమాత్రమే వివాహమాడవలెను.

'Women marry because they do't want to work'

అన్నట్లుండకరాదు ప్రభుత్వము మతవిషయములో జోక్యముచెప్పుకోరాదనుట అనుచితము ఏలన! ఇదివరకు ఎన్నిమతములు వృద్ధినందినవో అన్నియు ప్రభుత్వ సాయమునసేగాని వేరుగామ. బౌద్ధ. జైన. హిందూమతముల అభివృద్ధి ఎవరిప్రోత్సాహమున ఐనది. నావిష్ణుః పృథ్వీపతిః గదా, ఐనప్పట్లో సర్వాధికారము ప్రభుత్వమునకుగలదు, ప్రభుత్వము తమబాధ్యత గుర్తించి ఈ సంకరకాల కట్టుబాట్లతో కాలమునకు ధాపుచ్చక తగు పరిష్కారముచేయుట శ్రేయస్కరము.

ఇట్లు,

కె. రామానాచార్య.

మనగతియేమి?

(కంచినేపల్లి వేంకట రామారావుగారు)

ప్రతిజాతివారు లేక సంఘమువారు తామెంత అభివృద్ధినందినా తమభాష ఎంత మహోన్నతస్థాన మలంకరించినా, ఇంకా మహామహా ఉన్నతస్థానం అభివృద్ధికావాల్నని ఆందోళనచేయుట సహజం. దీన్నైనా ఉన్నతస్థానానికెక్కించవలిస్తే దానియొక్క వృద్ధిని సైకొనరాగాని మక ట్టిగొట్టి మొరపెట్టుకున్నట్లుగా మనం నాలాసీచంగా చూడబడుతున్నాం మనభాష అధోగతికే పోతున్నదని గోలచేసి తమవారిలో ఉద్రేకాన్నెక్కించి కార్యసిద్ధిజేసుకోవడం సర్వత్రా కనబడుతున్నది.

మొన్న అంటే గతసెప్టెంబరునెలలో ఉర్దూనింకా వ్యాప్తిచేయాలన్న ఉద్దేశంతో తీర్మానాలాపొందించినారు. సారాంశమేమంటే సర్కారీవారిహుకుంకు విరుద్ధంగా కచ్చేరీల్లో ఉర్దూకివ్వవలసిన ప్రాముఖ్యతనివ్వక అశ్రద్ధచేస్తున్నారు యికనక సర్కారీభాషయైన ఉర్దూను రక్షించుటకు ప్రభుత్వంవారిని ఈసభ కోరుతున్నది ఇంతేకాదు. ఈసభలో కులచర్యలనుగూడ 'నాపసందీదనజర్' తో చూస్తున్నది. ఎందుకంటే ఖాస్గీవ్యవహారాల్లో ఉర్దూకివ్వవలసిన ప్రాముఖ్యత నివ్వకపోవుటవల్ల.

ప్రస్తుతం మనసంస్థానంలో ఉర్దూకేమిలోపం జరుగుతున్నదో చూదాం ట్రాన్స్లేషన్ బ్యూరో అరబ్బీ ఫార్సీ భాషలపుస్తకాల పెద్దపుస్తకాలన్నీ ఉర్దూలో మార్చినందున యూనివర్సిటీలో అడిగినంత ప్రాముఖ్యం గడించుకున్నది. ఈకార్ఖానాలో తయారైనవారిలో ఉర్దూ తెల్యనివారుండరుకదా, వీరే నౌకరీల్లోకిపోతారు. ఇక కచ్చేరీలలోగలిగే లోపమేముంటుంది? కొన్ని కొన్ని ప్రభుత్వశాఖల్లో దఫ్తరాలుఇంగ్లీషు దేశభాషల్లో ఉంటున్నాయికనక అవాక్కూడా ఉర్దూకే దత్తంచేయించాలనివీరభిప్రాయంకాబోలు. ఇంగ్లీషంటే అది యజమాన్లభాష దాన్నేమీ అనలేరు. ఇకమిగిలినవి దేశభాషలు, వీటికర్మమే కాల్వదలచుకున్నారో లేక ధైర్యంచేసి కొంటినిగూడానో. ఉదాహరణార్థం, పటేలుపట్వారీల దఫ్తరాలు మర్దుంషుమారీలెక్కలు ఇవే దేశభాషలోఉంటాయి కానితక్కినవన్నీ క్రిందినుంచి పైదాకా, ప్రత్తిప్రభుత్వపుశాఖలో ఉర్దూమయమే కదా. ఏమంతక్కువ యిందుర్దూభాషకు? పైనుదహరించిన కొద్దిపాటిదానికే సహించలేకపోతున్నారు కాబోలును ఆకాపాతానికి హద్దుండాల్నన్నారు పెద్దలు

రేడియో [illegible] ప్రచారం చేస్తుందని విద్యాప్రచారం [illegible] చేస్తుంది. ప్రపంచమంతా [illegible] ఉపయోగిస్తున్నారు. [illegible] భాషల్లో [illegible] విషయాలు [illegible] న్నాయి రేడియో కేంద్రాలు. [illegible] బాదు రేడియో కేంద్రం ఏం ప్రచారం చేస్తున్నదో అందరికీ తెలియనిదికాదు. జనసామాన్యానికి, వారిభాషల్లో ప్రచారంచేయాల్సిన రేడియో కేంద్రంలో కూడా పట్టాభిషేకం కట్టుకొన్నది ఉర్దూవాలదా ఇంకా? పైవాక్యాలు అసూయతో వ్రాయబడిన వనుకుంటారు నిజమాడితే నిష్ఠూరంగానే ఉంటుంది.

హిందూస్థానానికి ఏకభాష (ఉర్దూనో? ఈ రెండూకాక హిందూస్థానీ) కావాలంటున్నవారుకూడా మాతృభాషలతర్వాత జాతీయభాషకు ప్రాముఖ్య మివ్వమంటున్నారు. కాని వీరో "పర్రిధమ తాంబూలమ్మాకే" అన్నసంగతి మాకక్కర్లేదంటున్నారు. ఖాస్గీ వ్యవహారాలల్లోగూడా ఉర్దూకింకా ప్రాముఖ్యమివ్వండి అన్నవాక్యాలచేత వైఖరిణే వ్యక్తపరుస్తున్నారు, పైసభవారిచే ఇతరదేశభాషలవారు చాలాగుణపాఠంనేర్చుకోవలసినమనవి. న్యాయంగా ఎవ్వరిభాషకుండాల్సిన ప్రాముఖ్యత వాళ్లకుండాలనే ఉద్దేశంతో కార్యంసాధించబడవలెను. కానిమాకారోగ్యం. మాకాయుష్యం, [illegible] కుధనం మీకుబుద్ధి అన్నదృక్పథంతో గాదని మనవి. పైవారు ఏర్పరిచిన సభల దేశభాషలవారుజన్మదం చాలాముఖ్యం మందు రోగికిగాని ఆరోగ్యవంతునకా? కొంచెంమన ఆంధ్రులవిషయంలో చిద్దాం ఆంధ్రసంస్కృతి ఆంధ్రభాషఅంటూ బయల్దేరిన అభివృద్ధిపక్షం గాఢనిద్రలో ఉన్నదా, కునికిపాట్లు పడుతున్నదా, ఏమీ తెల్వడమే లేదు,

భాషాభివృద్ధికి పత్రికలెన్నుంటే అంతమంచిదట? మన అదృష్టమేమోకాని ఒక్క గోలకొండపత్రికే మనకో సటత్రాయుబడింది, దిన్ని దినపత్రికగా మారుద్దామంటే ఆజ్ఞ దొరకకపోయెను. 'తెలంగానా' వెళ్ళుతుందనుకున్నారు గాని ,ంకా వెళ్ళుతూనే ఉన్నది. మాసపత్రికలు, 'తెలుగుతల్లి' 'విభూతి' వెళ్ళుతున్నయిగాని దాంట్లో ఒకటైన తెలుగుతల్లి ఇంతవరకు ప్రకటితమేకాలేదు. ఉన్నదో ఊడిందో తెలియదు. ఇకవిభూతి అదిమాత్రం నడుస్తున్నది. ఐనా అది మతవిషయాల్తోమునిగి తేల్తున్నది. ఆంధ్రమహాసభవారైనా హక్కుల సాధించిపెట్టారుగనక వారినీవిషయంలో శ్రమపెట్టడం బాగుండదేమో, ఐతే పై "అంజుమనె తరఖ్ఖీ ఉర్దూ" మోస్తరుగా మనభాషకుగూడా ఒక




అత్యంత రుచికరమైన టీ

డబ్బాలలో లభించు వివిధములైన స్టేన్స్ తేయాకు కొనుటకు వీలులేనివారికి ఇతరరకములైన తేయాకు, తేయాకుపొడి మంచి ఆకర్షణీయమైన ప్యాకెట్టులలో లభించగలదు. నూతనోల్లాసము గలుగజేయు స్టేన్స్ టీ త్రాగుటకు నేడే ప్రారంభించుడు. స్టేన్స్ లీఫ్ టీ మరియు బేబి బ్రాండ్ ప్రత్యేకమైన రకములు, సరసమైన వెల.



సువాసన పోకుండుటకుగాను ఈక్రింద కనబరచిన ఎన్ సైన్ బ్రాండ్ టీరకములు సీసపుప్యాకెట్టులలో అమ్మబడును.



Stanes
TEA

టీ. స్టేన్స్ అండ్ కం॥లి॥ కోయంబత్తూరు, దక్షిణ ఇండియా. వీరిచే తయారుచేయబడినది.


కంపెనీ అవసరముటారా కొంచాముమనవారివిషయంలో అంటే తమభాషాభివృద్ధికొక సంస్థస్థాపించి దానిసహాయం ఒకపత్రికనుగూడా నడపటం చాలాముఖ్యం,

దినములో ఏసమయంలోనైన

ఈ కణంలో, ఎక్కడో, ఎవరో, మీ వలెనే ఒకకప్పు తేనీటిని త్రాగుచుందురు. దినమంతా ప్రతి గంట గంటకును తిను కొనవలసిన మధుర పానీయము, తేనీరే. తేనీరు త్రాగుట అలవాటున్న ప్రతి యింటిలోను, ఉదయమునుండి రాత్రి పడుకొనలోపు వరకును తేనీటి పాత్ర ఎల్లప్పుడు నిండుగా నుండును. మీ యింటిలోని తేనీటి పాత్ర నిండుగా నుంచుకొనుడు.

తేనీరు తయారు చేయు విధం

మంచినీటిని మరుగ కాచవలయును, పరిశుభ్రమైన పాత్రను కొద్దిగా వెచ్చచేయుడు. మనిషికొక చెమిచా చొప్పున, ఎంతమందికి తేనీరు కావలయునో అన్ని చెమిచాల తేయాకుతో. మరొక చెమిచా తేయాకు ఎక్కువగా చేర్చి ఆ పాత్రలో వేయుడు కాగుచున్న నీరు సలసల మరుగగానే ఆ నీటిని ఆ తేయాకు పాత్రలో పోయుడు. అయిదు నిముషములు అట్లుండనిచ్చి, ఆ తేనీటిని కప్పులలో పోసి పాలను పంచదారను కలిపి సేవించుడు



ఇండియన్ తేనీరు ఎప్పుడైనా, ఎక్కడైనా

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK 120

ఇండియా తేయాకుల్లో శ్రేష్టములు

LIPTON'S


లిప్టన్ వారి వైట్ లేబిల్, టీగరల్, జాకూటీజాల


పటుత్వము తగ్గినపుడు

బక్ ఫాస్ట్ టానిక్ వైన్

పుచ్చుకొనుడు.

జబ్బుపడినతరువాత మీ నరములన్నియు అలసిపోయి మిగుల బలహీనత తప్పకకలుగును. ఈపరిస్థితినుండి తప్పించుకొని శక్తివంతులగుటకు, ఇంగ్లండులో బక్ ఫాస్ట్ ఆశ్రమములోని సన్యాసులు తయారుచేసిన బక్ ఫాస్ట్ టానిక్ వైన్ పుచ్చుకొనుడు. దానిశక్తిపోషకత్వము మీకు వెంటనే గుణమిచ్చును. ఒక్కొక్కగ్లాసు [illegible]నగా పోయినశక్తిని తిరిగి నింపుకొనుచున్నారన్నమాటే.





సోల్ ఏజంట్లు:—
ప్యారీ అండ్ కో లిమిటెడ్, మద్రాసు, శికింద్రాబాదు.

Use Always Ready Made Clothes of PATANGAY BANDHOO. HYDERABAD (DN.)

LOOK FOR THIS MARK

వ్యాపారస్థులకు మంచి కమీషన్ యివ్వబడును.

దసరాపండుగ అమ్మకము

మావద్ద అనేకరకముల బట్టలు టోకుగా తీసుకొని మంచి అనుభవజ్ఞులైన మా పనివాండ్రచే నూతనరకములు, ఫ్యాషన్లకు తగినట్లుగా బట్టలు తయారుచేయుటచే సరసమైన ధరలకు మీ కివ్వగల్గుచున్నాము. యివేరకములు మీరు స్వయముగా తయారుచేయించుకొన్నచో సెల చాల అధికముగా గలదు.

పతంగేబంధు:

తయారీ బట్టలవ్యాపారులు,

హైదరాబాదు-దక్కన్.

★

మా ట్రేడ్ మార్కును పరిశీలించి తీసుకొనుడు.

★

వివిధములైన సైజులలో, అందరికోరికలకు వచ్చునట్లు తయారీ బట్టలుదొరకు దుకాణములలోకెల్ల ప్రఖ్యాతివహించినవారు "పతంగేబంధు"

మా బ్రాంచీలు:—

హెడ్డాఫీసు: సిద్దంబరుబజారు

గ్రాండుహోటలువద్ద ఆబిడ్ రోడ్డు

[illegible] గౌలిగూడ

హైదరాబాదు [illegible]

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర భాద్రపద బ॥ ౧౪

సోమవారము

వతన్ దారులు

మన రాష్ట్రములో కొంతకాలము నుండి అందరిదృష్టి కూడా పటేలు పట్వారీలపై ప్రసరించినది. రైతులే వతన్‌దార్లపై సమయం వచ్చినప్పుడెల్లనూ ఏవో నిందలు మోపుచుందురు. అధికారులు వీరిని వంటయింటి కుందేళ్ళవలెజూతురు. "ఒకే"అనికొన్ని ప్రాంతాలలోవీరిని సంబోధింతురు."తుం"అని ఆజ్ఞలలో వ్రాసి పంపుదురు. చప్రాసీలకుకూడా వతన్‌దారులు చులకన అయిపోయినారు. ప్రభుత్వమువారి దృష్టిలోకూడ వతన్‌దారుల స్వరూపము మార్చవలెనను సంకల్పమున్నదని వినుచున్నాము. ఇంత మంది ఒకయెత్తు ఇత్తెహాదుల్ ముసల్మానుల ఆర్భాటా లొకయెత్తు. వారిదృక్పథము సాంప్రదాయికతతో కూడినట్టిదిగా కనబడుచున్నది. వారొక విచిత్రమైన తీర్మానంకూడా చేసినారు. అదేమంటే వతన్‌దారులకు పుత్రపౌత్రపారంపర్యేణ గ్రామాధికారం చలాయించే హక్కుండకుండవలెను ఎవ్వరుతగినవారో వారికే యుద్యోగమియ్యవలెను. అట్టివారికి నెలజీతా లేర్పాటుచేయవలెను. అదిపీలు లేదంటారా ఈ పటేలుపట్వారీలను ప్రభుత్వోద్యోగులనుమార్చినట్లుగా మాటిమాటికి అదిలీబదిలీ చేయుచుండవలెను అని వాదింతురు. పొమ్మనలేక పొగపెట్టినట్లుగా ఈ యుపాయం అన్నిటికంటే బాగున్నది. సర్కారువారిచ్చే ఆశీరిపవు "ఇనాములు"కుగాను ఏ చచ్చుపటేలుగానీ ఏ అధ్వాన్నపు పట్వారీకానీ ఊరూరికి మారిపోయి ఉద్యోగంచేయును.

ఇత్తెహాదువారి దృష్టిలో పటేలు పట్వారీలు దుర్మార్గులు. వారిని సంస్కరించుటకన్న వారిని తీసివేసేదే బహు శ్రేష్ఠం అనే ధోరణివారిలో కనబడుచున్నది.

ఈ విషయములో సాధకబాధకాలనుగూర్చి టూకీగా ఆలోచింతము. ఈ రాష్ట్రములో ఇంచుమించు ౨౨వేల గ్రామాలున్నవి. ప్రతిగ్రామానికి ఇద్దరు పటేండ్లు ఒక్కపట్వారీకలరు. వీరికి స్కేలు ఇయ్యబడును. సాధారణముగా ప్రతిసంవత్సరము మొత్తంరాష్ట్రమునుండి ౩ కోట్లకుపైగా మాల్గుజారీ పన్ను వసూలగును. మరియు సుమారు మూడవభాగము జాగీరుసర్ఫెఖాసు ప్రాంతముగుటచేత మరొక కోటిన్నర అచ్చట వసూలగును. ఈ ౨౨ వేల గ్రామాలపై యీ నాలుగున్నరకోట్ల రూపాయలను విభజించిన సొమ్ముపై ప్రతిగ్రామమునుండి ప్రతిసంవత్సరం ౨౦౦౦ రూపాయల భూమిశిస్తు వసూలగును. పటేలుపట్వారీలకు ౨౦౦౦ రూపాయలకు స్కేలు ౧౬౦ రూపాయలు ఇయ్యబడును. అనగా పట్వారీకి ౯౦ రూపాయలున్ను ఒక్కొక్క పటేలుకు ౩౫ రూపాయలు ఇయ్యబడును, నెలకు పట్వారీకి ఎనుబది రూపాయలున్ను, పటేలుకు మూడుము ప్పావలాయున్ను జీతముముట్టుచున్నదన్నమాట. నెలకు ఒక్కొక్క చప్రాసీకి ౧౦ రూపాయలజీతము అనగా పటేలుపట్వారీల యిద్దరిజీతమెంతనో అంతజీతము. ఒక టీసమాలురాని బిల్లజవాను కిచ్చుచున్నారు. ఈమహాద్భాగ్యానికై పటేలు పట్వారీలను ఊరూర మార్చి మార్చి తిరిగి అరవచాకిరీచేయుమని శాసించుట ప్రపంచంలో అశ్రుతపూర్వ ఘట్టంగానుండును. అయితే అర్హులైనవారికి జీతాలిచ్చి వీరికి బదులుగా నియోగించినచో నెలకు ౩౦ రూపాయాల జీతానికి ఏ పుంగనూరు వృషభముకూడా లభింపదు, చప్రాసీకన్న ఎక్కువజీత మియ్యవలెనుకదా? అనగా కనిష్ఠము ౧౨ రూపాయలైన ప్రతిపటేలుకున్ను ౨౪ రూపాయలు ప్రతిపట్వారీకిన్ని యియ్యవలెనుకదా. ఈ లెక్కప్రకారము ౧౧ రూపాయలు ఇచ్చుచోట ౩౮ రూపాయలు ఇయ్యవలసివచ్చును. ౨౨ వేల గ్రామాలలో ఈయెక్కువ మొత్తమును ఇచ్చుచువచ్చిన ప్రభుత్వంవారు ప్రతిసంవత్సరం ౯ కోటి రూపాలు ఎక్కువగా వ్యయము చేయవలసియుండును. ఇందుకు ప్రభుత్వము సిద్ధమేనా? జీతాలిచ్చు యేర్పాటుచేయుట బాగుగానే యున్నది కాని అనువంశిక హక్కును ఎత్తివేసి యెవరికిపడితే వారికి పటేలుపట్వారీల ఉద్యోగాలిచ్చిన వారు మాత్రం బాగుగానిర్వహింతురా? లంచాలు, దౌర్జన్యాలు తంటాలు తాకట్లు పెట్టుట రైతులను పీడించుట ఇవన్నీ రేపురాబోవు విద్యావంతులైన జీతము పొంది మారకపు నౌకరీ (తబాదిలా) చేయు పటేలుపట్వారీలు చేయకుండా ఉందురా? వారుగ్రామాలలో పదివదేను రూకలలో కుటుంబపోషణము చేసుకోగలరా? వారికెంత మిగులును? వారికి తమ ఆదాయం పెంచుకునే భ్రమకలుగనే కలుగదా? ఇవన్నియు గొంతెమ్మకోరికలు. రైతులెంతవరకు విద్యరానివారై పశుతుల్యులై, భీతచిత్తులై అదలించినట్లు ఊరికి బెదరించినట్లు వణకి మూర్ఛిల్లియుందురో అంతవరకును అన్యాయాలువారిపై చెల్లుచుండును.

అయితే ఈ అనువంశికపు అధికారాలేమిటి. ఇదిమరీవెర్రిగా ఉన్నదే! వీరికీ ప్రత్యేకతయెందులకు? అని సంగతి సందర్భాలుపూర్వోత్తరాలు తెలియనివారు ప్రశ్నపరంపరలను వేయవచ్చును. కొన్ని సమయాలలో ప్రశ్నకు ప్రతిప్రశ్న వేస్తే కొందరికి అందరగా చేటుకున్న మనస్సుకు స్ఫురిస్తుంది పూర్వమెన్నటో ఏ మహాకార్యాన్నో చేసి సంపాదించినట్టి అనువంశిక జాగీరులు, ఇనాములు, సంస్థానికులు, మక్తాలు, ఇనాములు, మన్సబ్ దారులు, ఇంకా అట్టి అనేకులు చేతకిని అనుభవింపలేదంటారా? ... ... పనిచేస్తూన్న ... ... ఇనాము లను, ... ఈవిధానపుపటేలుపట్వారీలకు నవత్వరం ... కాలిమీద కాలువేసు

కొని కూర్చున్నందుకు లేక రాగిచెట్టు క్రింద రచ్చకట్టపై కూర్చొని చౌదరితనము చేసినందుకు వారికీ వతన్‌దారీల నిచ్చినారా? వారు ఉచితంగా ఈయిచ్చుపు స్కేలును అనుభవించుటలేదు. సంవత్సరంపొడుగునను ౩౬ రిజిష్టర్లు వ్రాయుచుందురు. పన్నులువసూలుచేయుదురు. అధికారుల అడుగులకు మడుగులొత్తుదురు- వారిసేవలో హాజరైయుందురు. తహసీలుకు రాకపోకలు ఆజ్ఞయైనప్పుడంతయు చేయుచుందురు. ఏకొద్ది పొరపాటైనాసరే గిర్దావరుకుసరిగా "సవర్యా" చేయలేదని కోపంవచ్చినా తహసిల్‌దారు ముక్కువిరుచుకొన్నా, డివిజన్ సాబుగారుదౌరా చేసినప్పుడు రైతులుకలవలుకుకొని ఏదైనా షికాయతుచేసినా పటేలుపట్వారీలకు గండము వచ్చును. "మోఅత్తల్" "బర్తరఫ్" అను అస్త్రములు ప్రయోగించితే వాటిని తీసివేయించుకొనుటకే తహసీలు, డివిజన్, జిల్లా, సూబా, మాల్గుజారీ అంతస్థులను సేవించుకొని వకీళ్ళను పెట్టుకొని సంవత్సరము స్కేలునేకాదు నాలుగైదేండ్ల స్కేలును కూడా వ్యయపరచుకొనవలసివచ్చును.

ఇంత నమ్మకంగా సేవచేసేజాతి మరొకటి యింతవరకు కనపడలేదు. నాలుగున్నరకోట్ల రూపాయిలను ఏటేట వసూలుచేయుటలో పట్టుమని ౧౦ వేలరూపాయిల తక్కువైనా ఈ మొత్తం పటేండ్లవర్గమునుండి అయినట్లు వినుటలేదు. ప్రభుత్వఖజానాలోను, టంకశాలలోను ఒక్కొకమారు వేనవేల నోట్లు రూపాయిలు తక్కువగుట వినుచుందుము. అట్టిది యీనాలుగుకోట్ల రూపాయిల జీతగాండ్లు చేయలేదుకదా?

మరెందుకీ ఘోషయంతయును. ... ఉరిమి ఉరమంగలిపై పిడుగుపడ్డట్లు అయిపోయి యిటుపోయి పేదవతన్‌దార్లపై యీ బ్రహ్మాస్త్రాల సంధానమెందులకో! విషయబాహుళ్యాన్ని బట్టి మరొకమారు మిగత చర్చను చేయగలము.

హైదరాబాదు శాసనసభ

నామకరణాలు

హైదరాబాదు, అక్టో ౨౦

ఇటీవలలో నామకరణంపొందిన శాసనసభలో ప్రభుత్వంవారిచే నియుక్తులైన నం॥ అక్బరుయారుజంగుగారును రాజా పన్నాలాల్ పిత్తీగారును మరిరెండేండ్లవరకును మరల నామకరణము చేయబడినారు.

ప్రకటింపబడనివార్తలు

ఈక్రిందనుదహరించిన విషయాలనుగురించి మాకు చేరియున్న వార్తలను ప్రకటింపజాలనందుకు విచారపడుచున్నాము:

౧ వరంగల్లుజిల్లాలో దవామీ బిల్మక్తా గ్రామములలో కొన్నియిబ్బందులు (వ్రాత చిక్కుచిక్కుగాఉన్నది)

౨ రాజాపేట సంస్థానములో పోలీసుఉద్యోగిచర్యనుగురించినఆక్షేపణ

౩ నిజాంరాష్ట్ర యాదవ యువజనసంఘము ప్రాంత మువ్వట

౪ రాయపర్తి సమాచారము. అర్థమగుటలేదు

౫ వినోదలహరి. చప్పగా ఉన్నది.

౬ గణేశోత్సవము (విశేషంలేదు)

౭ ఆగ్రనాయకుల సమాచారము ఏపూరో తెల్పలేదు.

౮ వ్యాపారిగ్నిహస్తుల బాహిష్కారము (వ్యక్తిదూషణ వ్యవహారము)

౯ మధిర తాలూకాలో ఆయ్యవారిగూడెం శ్రీ గణహరంలోవిస్తరం.

గోలకొండడైరీ

అందరికీ ఒకేధర

౧౪ అణాలు. ౧-౨-౦. ౨-౨-౦

ఇక ౫౦ ప్రతులుమాత్రమే మిగిలియున్నవి.

ఈవారముతర్వాత డైరీలకై మాకు కోర్డులు వ్రాయవద్దండి,

వదంతులపై చర్యలు

సికింద్రాబాదు అక్టో ౨౦

పనిలేనివారు సగం తెలిసినపండితులు జ్ఞానలవదుర్విదగ్ధులు అంతా హోటళ్లలోను, గ్రంథాలయాలలోను పార్కులలోను, కూర్చొని చతుస్సముద్రపర్యంతం నానాసమస్యలనుగురించి తీవ్రంగా చర్చించుచు జర్మనీవాడు మొనగాడా ఇంగ్లీషువాడు మొనగాడా అనే చొప్పదంటు చర్చలు వాదాలుచేసుకుంటూ ఉంటున్నారు. వీరిమాటలువినే అమాయకులు తమసత్తునుండి కొన్ని కొత్తకల్పనాలందులో చేర్చుతారు అచెవులో ఈచెవులోపడి అవిగోరంతలనుండి కొండంతలగును. పూర్వము యెవ్వరో వారికి పెద్దయైనవాడు పొట్టపగులతిని కక్కుకున్నాడట. ఒకే మనపట్వారీగారు కక్కుకున్నారుగా అని ఒకయిల్లపోడు (గబ్బుకొడు)అన్నాడట, వారికేమబ్బా ఊరుదోచిజగాదిచేస్తారంటూ ఇంకొకడు ఒకేయ్, కర్ణమయ్య నల్లగా కక్కుకున్నాడట్రా అనిఅన్నాడు. దాన్నివిన్నవాడు అయ్యగారు కాకిఅంత నల్లనిమరకి కక్కుకున్నాడట అని వాని మాటవిన్నవాడు అయ్యవారు ఒకకాకిని కక్కినాడుఅని ఇంకొకడు రెండుకాకులనుఅని యీవిధంగా పెరిగిపెరిగి తుదకు పట్వారీగారు నలభైకాకులను కక్కినారని విస్పష్టంగా చెప్పినాడు.

ఇట్టి తెలివితక్కువ అంగటప్పుల వ్యాపింపలను ఆరికట్టేనిమిత్తం సికింద్రాబాదు అధికారులు యుద్ధవిషయంలో అబద్ధపు తప్పుడు వార్తలను చెప్పుట వ్యాపింపచేసేదానికి కఠినచర్యలను తీసుకొనుచున్నారని తెలియవచ్చినది.

విజాపూరులో మతకలహాలు

ఔరంగాబాదుజిల్లాలోని విజాపూర తాలూకాలో గణపతిఉత్సవమును చేయుచుండగా ౧౦ అక్టోనాడు హిందూముస్లింలకొట్లాటలుజరిగెను. ఈకలహములో ఒకపోలీసు అమీనును నలుగురు పోలీసుజవానులను పదిపన్నెండు హిందూముసల్మానులకు దెబ్బలు తగిలెను.

గణపతి ఊరేగింపునకు ౨ దినాలుముందుగా హిందువులు ముసల్మానులతో బాసచేసిరట. మేము ఊరేగింపులో ఏలాటి వాద్యధ్వనులుకాని యుద్ధధ్వనులుకాని చేయకుండా వెళ్లుదుమని ముసల్మానులు స్నేహబుద్ధితో ఊరేగింపునకు సెలవు అనుగ్రహించిరట.

నాలుగు ఊరేగింపులునెమ్మదిగాపోయెను ఆయిదవది వచ్చువరకు ఒకదర్జీవాడు (వీడు ఆర్యసమాజమువాడనిఅంటారు) ప్రభుత్వపు దేశాన్ని ... గుంపులోవచ్చిపడెను. అప్పుడు ముసల్మానులు నమాజుకని మసీదులోఉండినారు. ఈపిల్లవాన్ని పట్టుకొని ప్రక్కకునెట్టివేసిరి. అరగణపతి ఊరేగింపువచ్చెను. మరల అపిల్లవాడు పోటీకివచ్చినట్లు అగపడుటవల్లను ముసల్మానులకు ఉద్రేకము నిండుకొనివచ్చెను. ఇంతలో నుట్టును రాళ్లుపడజొచ్చెను. మసీదులోనుపడెను అక్కడనున్న ఒక డాక్టరుఇంటిలోనుండి తుపాకీ కాల్చబడెను, కాని యెవ్వరికిని తగులలేదు. అమార్గంగుండా ఒకఅరబ్బు పోవుచుండగా కొందరు వానిపైబడి కత్తులతో కొట్టిరి, వాడువచ్చి వానిని వాన్ని తీసుకొనిపోవుచుండగా కొందరుముసల్మానులువచ్చి వాన్ని తీసుకొని పోలీసు వారికిచ్చిరి

హిందువులు గణపతిని వదలిపోము అనిచెప్పిరి, రాత్రి ... పోలీసువారు ... తమపై నిజాపూరు ... ముసల్మానుల ... వారిని ... ... గణపతిని తీసుకొనిపొమ్మనిచెప్పిరి ... తీసుకొని పోకపోయిరి. తుదకు కొందరి హిందువులతో గణపతినితీయించిరి.

(రజబ్యాను వార్తాప్రకారం)

నాందేడులో ఘోరములు

సెప్టంబరు ౨౦వతేది శుక్రవారము నాందేడులో ముస్లింలసందల్ ఊరేగింపుజరిగెను. ఈఊరేగింపులో జనసమూహ మెక్కువగాయుండెను. ఊరేగింపు వీధిలోపోవుచుండినపుడు కొద్దిగా వర్షము ప్రారంభమయ్యెను. దుకాణములన్నియు తెరువబడియుండగా ఊరేగింపునందున్న వారు దుకాణములలో ప్రవేశించిరి, వర్షము తక్కువైనపిమ్మట ఒకదుకాణములో హిందూబాలుడొకడు చేత తుపాకిపట్టుకొని కూర్చొనియుండగా కొందరు ముస్లింలు వానినిచూచి దుకాణమునుండి క్రిందికిలాగిరి. పిమ్మటఏదుకాణములలోముస్లింలు ప్రవేశించిరో అందున్నవారిపైబడి కొట్టసాగిరి. పిమ్మట కనబడిన హిందువులనందరిని కొట్టిగాయపరచిరి. దేవు అనువానియింటిపై తుపాకుల గుండ్లవర్షము కురిపించిరి. ఈవిధముగా మూడవమజిలీ చేరుచుండగా కిషన్‌సింగు అను రాజపూత్ వీరిని మాపుచుండెను. ముస్లిములతనిని తుపాకిగుండ్లను సరిచేయగా అతడు వెంటనే మరణించెను.

బాలాజీ భాస్కర్ యింటిలోదూరబడి అతనినికొట్టి లక్ష్మీబాయి అను అతని భార్యను చంపివేసిరి, ఆమెబిడ్డను నాలుగైదుమాసాల శిశువునుకూడ గాయపరచిరి. భగవంతరావు నరహరిఅను దర్జీ, గజాననరావుఅను కంసాలి గంగారాం అను బంజారి వీరియిండ్లపైనను ఇంకా అనేకుల యిండ్లపైనబడి తలుపులను బగులగొట్టి అందులోప్రవేశించి వాటిలోనివస్తువులను చాల నష్టపరచిరి.

మాధవరాం అను గాండ్లవానియింటితలుపులను బద్దలుచేసి లోపలప్రవేశించి అందు స్త్రీలు ఒకగదిలో దాగియుండగా వారిని బయటకులాగి పైనున్ననగలను, యింటిలోని నగదురొక్కమును, యితరసామానులను లూటీచేసిరి. మాధవరామును అతని నౌకరిని ప్రబలముగా గాయపరచిరి. అప్పుడు అప్పలుతాలుకుదారుగారు, కొత్వాలు మొహతెమీముగారు అక్కడికివచ్చి దుండగీండ్రను చెదరగొట్టిరి, చాలకష్టతరముగా పరిక్షించి నశపరమకొనిరి.

దేవాలయమందున్న రెండువిగ్రహాలను పెకిలించి యీనుండగీండ్రు బావిలోపారవేసిరి.చాలస్థలములలో దౌర్జన్యాలుచేసిరి, ప్రస్తుతము ౧౪౪వసూత్రమక్రింద అమలులో పెట్టబడినది. ఇప్పుడు నెమ్మదిగానున్నది.

(ముషీరెదక్కన్)

ఖాక్సార్లపై చావుదెబ్బల అభియోగములు

సెప్టంబరు ౨౪వ తేదినాడు పంజాబురాష్ట్రములో లాహోరు మేజిస్ట్రేటు గారివద్ద ౪౯ మంది ఖాక్సారులపై, వారలు దౌర్జన్యపుఅల్లరులను చేసిరనియు, చావుదెబ్బలుకొట్టిరనియు, పోలీసువారలతమ విధులను నెరవేర్చనీయకుండ ఆటంకపరచిరనియు అభియోగములు మోపబడినవి, ఈ ఖాక్సారులు లాహోరులో మార్చి ౧౯వ తేదినాడు అరెస్టుచేయబడియుండిరి.

శాసనసభకు వకీళ్ల ఎన్నిక

హైదరాబాదు (దక్కన్) అక్టో ౨౪

౨౩ అక్టోనాడు హైదరాబాదు హైకోర్టులో ఇద్దరువకీళ్లశాసనసభకు ఎన్నుకొనుటకై జిల్లాలనుండి వకీళ్లు చాలామంది వచ్చియుండిరి. అభ్యర్థులలో రామచంద్రరావుఅంతూకర్ వకీలుగారికి ౩౬౫ వోట్లును, సయ్యదుఫజల్‌హుసేన్ వకీలుగారికి ౩౭౬ వోట్లువచ్చెను. వీరిద్దరు శాసనసభకు యెన్నుకొనబడిరని ప్రకటింపబడెను.

గాంధి మహాత్ముడు

గాంధిమహాత్ముడు సెప్టెంబరు ౨౫ వ తేది ఉదయం వర్ధానుంచి సిమ్లాకుబయలుదేరెను వారివెంట మహాదేవదేశాయి, ప్యారీలాలుగారలుండిరి, మహాత్ముని పీడ్కొల్పుటకు వచ్చినవారల లో చాలమంది ముసల్మానులుండిరి నాగపూ...

వైస్రాయితో గాంధిమహాత్ముని సమావేశము

మూడురోజులు మహాత్ముడు సిమ్లాలోనుండెను

...స్టేషనులో పత్రికావిలేఖకు లడిగినప్రశ్నలకు సమాధానముగ మహాత్ముడు వారలను 'హరిజన్' పత్రిక చదువవలసినదని చెప్పెను గాంధిగారు ౨౬ వ తేది ఉదయము ఢిల్లీలోప్రవేశించి మధ్యాహ్నము అక్కడ బిర్లాభవనములో రూ ౨౧౦౦ ఖాదీహుండీలనుపుచ్చుకొని, రాత్రి సిమ్లాకు బయలుదేరి ౨౭ వ తేది ఉదయముచేరిరి వారు నరీకుబ్యారు మహారాజ్ సింగుగారింట బసచేసిరి ౨౭ వ తేది మధ్యాహ్నము ౨॥ గం. నుండి మహాత్ముడు వైస్రాయిగారితో సంభాషణలు చేసిరి ఈ సంభాషణలు ౪ గంటలప్రాంతములో ముగియునని మొదట అనుకొనిరిగాని అయాశలు తలక్రిందులైనవి, సాయంకాలము ౬ గం ౧౫ ని-లకుగాని మహాత్ముడు వైస్రాయి గారి భవనమునుండి తిరిగిరాలేదు మహాత్ముడు ఆనాడురాత్రే సిమ్లానుండివెళ్ళిపోవలెనని అనుకొనియుండిరి కాని వైస్రాయిగారి భవనమునుండి మహాత్ముడు తిరిగివచ్చి

వైస్రాయిగారు

౨౯ వ తేదివరకు సిమ్లాలోనే ఉండుటకు నిశ్చయించుకొనెను. ఇందువల్ల జనులు నానారకములు చెప్పుకొనుచున్నారు గాంధిమహాత్ముడు బ్రిటిషుప్రభుత్వమువారి యుద్ధప్రయత్నములకు చిక్కు కలిగించకుండ యుద్ధ ప్రతికూల ప్రచారమును చేసికొనుటకు స్వాతంత్ర్యమును కాంగ్రెసు అనుభవించుటకు ఒక ఉపాయమును కనిపెట్టినాడనియు దానినిగురించి వారు విశదముగా వైస్రాయిగారికి చెప్పిరనియు వైస్రాయిగారు బ్రిటిషుప్రభుత్వముతో ఆలోచించవలసి యున్నదని కోరుటవల్ల మహాత్ముడు మరిరెండురోజులు ఉండవలసివచ్చెననియు చెప్పుకొనసాగిరి అనుకొన్నట్లే ౩౦ వ తేదినాడు మహాత్ముడుమరల వైస్రాయిగారితో సంభాషించుటకు ఏర్పాటు చేయబడెను అందువల్ల సోమవారమునాడు మహాత్ముడు ఆచరించదలచిన మౌనవ్రతాన్ని ఆదివారమునాటికి మార్చుకొనినారు

న॥ బహద్దరుయార్ జంగు బహద్దరుగారు

హైద్రాబాదు (దక్కన్), ఆబాన్ ౨౪ వీరు మద్రాసునుండి ౨౧వ తేది ఆబాన్ నాడు హైద్రాబాదుకు వచ్చినారు ౨౨ నాడు ఇత్తెహాదుయొక్క కార్యకారిణీసభవారి ఇంటిలోజరిగెను, ఇత్తెహాదువారి స్వచ్ఛందసేనయొక్క నియమావళి అంగీకరింపబడెను

ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములు

ఇత్తెహాదు ముసల్మానువారు భావిపరిస్థితులను దృష్టిలో వుంచుకొని హైద్రాబాదువారు ఇంగ్లీషువారికి ఇచ్చిన రాజ్యమును వాపసుతీసుకొనవలెనని సైన్యమును మందుగుండుసామానుు వృద్ధిచేయవలెనని ప్రభుత్వమువారికి తీర్మానముచేసి పంపియుండిరి దానిపై రైటు ఆనరబుల్ ప్రధానమంత్రిగారు ఇచ్చినజవాబు ఇత్తెహాదువారి కార్యకారిణీసభలో చదువబడెను ఇత్తెహాదువారు లేవదీసినసమస్య ప్రభుత్వమువారిదృష్టిలో నున్నదనియు, యుద్ధమువలన యేపరిస్థితి యేర్పడినదో హిందూస్థానముకొరకు డుమినియన్ స్థానము ఇవ్వబడునని యేప్రకటన గావింపబడినదో వాటిని దృష్టిలోవుంచుకొని ప్రభుత్వమువారు యీవిషయములో శ్రద్ధగలిగియున్నారని ప్రధానమంత్రిగారిజవాబును సభలోచదివి వినిపించినారు దీనిపై చాలాసేపుచర్చలు అలోచనలు గావింపబడెను అటుతర్వాత బహద్దరుయారుజంగు గారు ప్రధానమంత్రి గారితోకలిసి మాటలాడవలెనని తీర్మానించిరి

సింధులో అరాజకవ్యాప్తి

క్రొత్త అకారణహత్యలు

సెప్టంబరు ౨౪వ తేది సాయంకాలము సింధురాష్ట్రమండలి సుక్కూరులో నాదిర్ గారి జోడ్డులో ముగ్గురు హిందువులనెవరో ... దీనివెంటనే ఉబార్గుడివిజనులోని ... లో ముగ్గురుహిందువుల ... యపరచబడిరి వెంటనే పోలీసులు ... ముంది ... సలక్ ... సూరియాసిక్ రోడ్డువిగ ... ఇద్దరుహిందువు ... ౭ ... ఒకహిందువు ... ప్రాణాపాయము ... గాయపడ్డ...

బర్మాపూర్వ మంత్రిపై అభియోగము

బర్మాలో పూర్వము వాణిజ్యశాఖమంత్రిగానుండిన డాక్టరు సా మాంగ్ గారు పోయినబావను ౬ వ తేది రంగూనులో ఇచ్చినఉపన్యాసము ౦ జర్మనీలా ... పైకి ...

౨౬ వ తేది అరెస్టుచేసి అభియోగము తెచ్చియుండిరికదా! బర్మా ప్రభుత్వమువారిపుడు మాంగ్ గారి స్టేట్మెంటులవల్ల, వారికి రాజద్రోహబుద్ధి లేనట్లు సంతృప్తిపడి అభియోగమును ఉపసంహరించుకొనుటకు అజ్ఞనిచ్చుటచే అభియోగవిచారణ చేయుచుండిన జిల్లామేజిస్ట్రేటు గారికి అభియోగమును ఉపసంహరించుకొనుచున్నామను దరఖాస్తును ప్రభుత్వపు వకీలుపెట్టెను అందుపై మాంగ్ గారు విముక్తులచేయబడిరి

హైద్రాబాదు రక్షణనియమాలక్రింద అరెస్టులు

సత్యాగ్రహులు కరపత్రాలను పంచుట

హైద్రాబాదు స్టేటుకాంగ్రెసువారు పేరు మార్చితే దానిపై ఆంక్షతొలగింపుతామనిప్రభుత్వమువారు మాటయిచ్చిరనియు, అందుచేదానిపేరుమార్చి నేషనల్ కాన్ఫరెన్సు అను పేరు పెట్టిరనియు, పేరుమార్చినతర్వాత యథాప్రకారం దానిపై ఆంక్ష పెట్టిరనియు, అందుపైస్వామీ రామానందతీర్థ గారు తన ౧౫ అనుచరులతో సత్యాగ్రహముచేయుదురని ప్రధానమంత్రిగారికి జాబువ్రాయగా ఆతన్ని జెయిలులో వేసిరనియు, అందుచేత తామున్ను మరిఏడుమందిన్నీ ఇంతలో సత్యాగ్రహము చేయుచున్నామని శ్రీనివాసరావు హావల్దారుగారు ప్రధాన మంత్రిగారికి జాబువ్రాసియుండిరనియు పత్రికలలో వార్త వచ్చియుండెను

అరెస్టులు

శ్రీనివాసరావు హావల్దారు గారు బుధవారమునాడు సాయంత్రము ... బయలుదేరగా పోలీసువారిచే అరెసుచేయబడినారు ఈఅరెస్టు హైద్రాబాదు ... నియమావళియొక్క ... సూత్రప్రకారం జరిగినది ఆతన్ని ఆస్పటినుండి హైద్రాబాదుకు తీసుకొనివచ్చినారు

హైద్రాబాదు స్టేట్కాంగ్రెసుకు ... కార్యదర్శిగానుండిన ... బ్రహ్మచారిగారున్ను, మరియొక కార్యకర్తలున్ను ౧౯ సెప్టెంబరు నాడు కొప్పల్ లోసత్యాగ్రహముచేసిరి కొన్ని కరపత్రములను పంచిపెట్టిరి, ... ప్రజలకు ... సత్యాగ్రహము ... ఔరంగాబాదులో అమృతరావు దేశపాండ్యాగారు, మాణిక్యరావు దేశపాండ్యా ... కొన్ని కరపత్రాలు ప్రజలలో పంచిపెట్టినారు వారిని అచ్చట అరెసుచేసి పోలీసు వారు పట్టుకొనిపోయినారు,

(హై- బుల్లెటిన్)

మహబూబునగరు

బడిపిల్లలహడ్తాల్- తదనంతర కథ

(స్వకీ)

... మహబూబునగరు లోని ముస్లిం విద్యార్థులు ఆకారణము గా ... నవ్వులపాలుగా ... బాగనే ... విధము ... ముస్లిం విద్యార్థులు ... వెంటనే ... హిందూవిద్యార్థులు ... ఆ బడికి సప్పగించి ...

అభినందనం

హైదరాబాదు(దక్కన్) ఆబాన్ ౧౯ చక్రవర్తి గారి మహారాణీ నిజాం ప్రభువుగారు పంపినాతం,

"మీరు దైవికంగా ప్రమాదంనుండి రక్షింపబడినందులకు (బకింగుహాం భవనంపై పడిన శత్రువుల బాంబులనుండి రక్షింపబడినందులకు) నేను గౌరవపూర్వకముగా అభినందనాలను తమ సన్నిధిలో తెలుపుకొనుచున్నాను యుద్ధభయంనుండి ఎల్లప్పటికీతాము క్షేమంగా నుందురుగాక అని నేను ప్రార్థించుచున్నాను

జవాబు

మీరు దయతోపంపిన తంతి కృతజ్ఞతతో నారాణీయున్ను నేనున్ను దానికై చాలా సంతోషించినాము

జార్జి చక్రవర్తి

శాసనసభకు నామకరణం

హైదరాబాదు(దక్కన్) ఆబాన్ ౨౪ హైద్రాబాదు ప్రభుత్వ శాసనసభకు మరిరెండేండ్లకు గాను యం. నరసింగరావుగారిని ప్రభుత్వమువారు నామకరణముచేసినారు.

అఫ్జల్ గంజ్ ప్రమాదం

హైద్రాబాదు(దక్కన్), ఆబాన్ ౨౪ హైద్రాబాదు అఫజల్ గంజిలో బుధవారమునాడు ఒక ఇనుపదుకాణములో "స్టౌ" పగిలిపోవుటవలన ౫మందికి దెబ్బలుతగిలినవి ఇద్దరు ప్రమాదస్థితిలోనున్నారు.

... ఒక్కసారిగా బయటపడినారు మిలిటరీవేషంతో లైనుగాఏర్పడినారు. నగరమంతా గస్తీతిరిగినారు-నోటికివచ్చినట్లుగా జయజయ ధ్వానాలు చేస్తూ విధివీధులతిరిగినారు సుమారునాలుగుగంటలకాలం కాళ్ళతీటవదిలేవరకు నడచినారు నాలుక తీటవచ్చేవరకు గొంతులు బొంగురుపొయ్యేవరకు అరిచినారు పోలీసునాకా, తాలూక్దారు కచ్చేరి, ఇతరసర్కారీ కచ్చేరీలు, అన్నింటినీముందుగా గస్తీతిరిగినారు ఎవరున్నూ వారినిమందలించలేదు తర్వాతవారంత కలబడుకొన్నారు మూడుదినాలపాటుబడికి పోకుండా తామే సెలవు తీసుకొన్నారు- ఎవ్వరింటికి వారు వెళ్ళి అలసిపోయినందున కడుపునిండా అన్నంతిని చల్లగానిద్రపోయినారు మూడుదినాలవరకు తమకుతామేసెలవిచ్చుకొన్నారు హిందూవిద్యార్థులుమాత్రం తమతమతరగతులలో కూర్చున్నారు. వారికిపాఠాలు చెప్పలేదు. ఈ ... కుంటూ వైష్ణవులు రామనామస్మరణ శైవులు సాంబశివ ... శంకర ... అని మానసికపూజచేసుకొంటూ కాలం గడపినారు

మూడుదినాల తర్వాత పానిక ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకులు ... నిన్న మొన్నటివకీలైనా ... హెడ్మాస్టరుగారు ... "ఏమయ్యా ..." అన్నారు "నన్నేమిచెయ్యమంటారు ..." అన్నారు- ఎవరో ... వకీలుగారు- "నేనేమి తప్పుచేసినానండీ- క్షమాపణ ..." ... హెడ్మాస్టరుగారు- ఎట్లయితేనేమి వకీలు ఏమేమి ... హెడ్మాస్టరుగారు క్షమాపణకు సిద్ధపడినారు-

విద్యార్థులంతా ... ఒకమారి ... హెడ్మాస్టరు గారు ... చేరినారు- ఆ సాటవిద్యార్థులతో భేటీచేసుకొని యీవిధంగా దీనమైన చిన్నఉపన్యాసం కొట్టినారు "నాయనలారా! మీ కేమంత బుద్ధిపుట్టెను- నేను మీ తండ్రివంటివాణ్ణి, మీరు నాపిల్లలవంటివారు ... ఏమైనా తప్పు ... దయామయులై నన్ను క్షమించండి ... అన్నారు- ... ప్రమ... మాగానించినారు- ...

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౨౮-౧౨-౪౯ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లకూరకు.

... హాలీ ...

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచిడీసాంబర్లు	౧౯	౬	౦
సంబర్లు	౨౦	౦	౦
ఢిల్లీభోగాలు	౧౬	౧౨	౦
రాంసాగర్లు	౧౬	౨	౦
నానక్రాం	౨౦	౦	౦
ఆర్కాటి	౧౭	౬	౦
సోనామసూరి	౧౩	౧౨	౦
బుడుములు	౧౫	౦	౦
జీలకర్ర	౧౫	౬	౦
గోధుమలు	౧౩	౪	౦
బన్సీ	౧౩	౬	౦
లప్సీ	౧౩	౪	౦
పోటయా	౧౩	౦	౦
ఎర్రగోధుమలు	౧౩	౧౨	౦
జొన్నలు	౯	౪	౦
తెల్లజొన్నలు	౯	౪	౦
...జొన్నలు	౬	౪	౦
పండికట్టుజొన్నలు	౬	౬	౦
శనగలు	౧౩	౧౨	౦
కందులు	౯	౭	౦ నుంచి
	౧౧	౦	౦ వరకు
మినుములు	౧౧	౦	౦
పెసలు	౧౨	౭	౦
సజ్జలు	౭	౬	౦
కుసుములు	౭	౧	౦
పప్పు			
శనగపప్పు	౧౩	౬	౦
కంది ,,	౧౫	౦	౦
సిరిశనగ ,,	౧౬	౦	౦
పెసర ,,	౧౩	౧౨	౦
మినప ,,	౧౬	౦	౦
... ,,	౧౬	౬	౦
బెల్లము	౧౩	౦	౦
ఉప్పు	౧౨	౦	౦
ఉల్లిగడ్డ	౨	౬	౦
తెల్లచుము	౧౨ నుంచి ౨౦ వరకు		
చక్కెర మూటయు (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్లా	౧౭	౨	౦
దర్గాచక్కెర ,, (౪౦ సే)	౧౭	౧౨	౦
ఎల్లిగడ్డ ౧౨ సే	౩	౧౨	౦
అల్లం ,, ,,	౨	౪	౦
మూటయు ౧౨ సే			
కొబ్బెరనూనె	౫	౬	౦
కుసుమనూనె ,,	౩	౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుశెనగనూనె ,,	౨	౧౪	౦
పుంటినూనె ,,			
కరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దినుసుకు ౪౦ సే			
బిదరునెయ్యి ,, ,	౪౦	౨	౦
తెలంగానా ,, ,	౩౯	౦	౦
వనస్పతి డబ్బా ౧కి ౧౧		౨	౦
బంగారు తు ౧కి	౫౦	౬	౦
... ౧౦౦ తు	౭౭	౦	౦
తు ౧కి	౦	౦	...
... ౧ కవ్వాలు ...	౨౬	౪	౦
నూరకం			
హాలీకి కచ్చూస్తు	౧...	౧౫	...
కల్దారుకు హాలీసు	౧...	౧...	...
ఆముదాలు	౧౧	౪	౦
వేరుశెనగ	౯	౪	౦
బుడ్డలు పల్లాకి	౯	౪	౧
పప్పు పల్లాకి	౧౨	౦	౦

గమనిక. —

౧ ధరలు పైనైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము అయినను ఏమైనపొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారాదు

౨ నగరాలలో జిల్లాలలో వ్యాపారస్థులలోని వారివర్తకులు తమకుతోచిన ప్రకటనలు పత్రికలో వేసికొనిన వారి వ్యాపారానికి గొప్ప ప్రచారము కలుగును

గణపతి మహోత్సవము

(ఒక విలేఖరి) కరీంనగరు అభోర్ ౯

ఇదివరలో ౫-౧౦-౯ గోలకొండ పత్రికలో యీ యుత్సవవిషయము ప్రకటింపబడినది, సర్వ జనవిదితమే. ఈవిక్రమసం॥ భాద్రపదశుద్ధ యీ ౫-౯-౪౦ తేదిన మహా మాన్య నిజాం ప్రభువరేణ్యుల మతకామంత్రులగు, సర్ సయ్యద్ అబ్దుల్ అజీజు గారు, యిచ్చటికి విచ్చేసి దేవరలు పోవు మార్గమంతయు పరిశీలించి, హన్మకొండకుపోవుచు, మ. రా. శ్రీ కొండూరి రామలింగంగారు, కొమరవెల్లి కొత్తయ్యగారు, కొమరవెల్లి లింగన్న గారు సిద్ధంశెట్టి లింగయ్యగారు మరికొంతమంది పెద్దలనురమ్మని ఆజ్ఞనిచ్చి వెడలిపోయిరి ఆ వెళ్ళిన వారు వారి ఆజ్ఞానుసారముగా, నిజాం సర్కారు వారి బంగ్లాలో సమావేశమయిరి వారు ముస్లిములలో పెద్దవారగు ౧౦గురిని పిలిపించి, సుబేదారుగారు మొదలగువారిని, నౌకర్లనోట నే సమావేశముచేయించి, కరీంనగరం పోవుచు మీ యిరువురి యభిప్రాయము, అర గంటలలో తెలియపరచవలయునని ఆజ్ఞనిచ్చి వెడలిపోయిరి యిచ్చట హిందువులకు శ్రీయుతులు మ. రా. శ్రీ కొండూరి రామలింగంగారి యభిప్రాయానుసారము గా అంగీకరించెదమని నుడివిరి వారునిష్పక్షపాతబుద్ధితో గుండా ముస్లింలకు, విరోధములేకుండా, రథము శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయముముందునుంచి ఎర్నోళ్ళబజారునుండి రాజా సుందరయనుంచి, పాతబీటనుంచి, పోవునట్లు అభిప్రాయమిచ్చిరి దానికంత శీఘ్రముగ నంగీకరించి వెంటనే ఆ అభిప్రాయమును శ్రీయుత్ సర్ సయ్యద్ అబ్దుల్ అజీజు గారికి తెలియ చసిరి వారు ఒహుంసగలోపములో హన్మకొండకు దయచేసి, మైసమ్మలకు గొప్పవిందొసర్చి భాద్రపదశు ౧౩ మందవారంరోజున రథము తీయ నాజ్ఞయిచ్చివెళ్లిపోయిరి - ఆ దేశాజ్ఞానుసారముగా యీ భాద్రపద శుక్ల నివారం మధ్యాహ్నం ౪ గంటలు మంచి పూర్వప్రకార యీసంవత్సర రాతయు, పుష్పమాలాలంకృతమై సకలభక్తవరేణ్యులు దాదాపు ౧౦-౧౨ వేలమంది జయజయధ్వనులతో యి రసంకులమనవముచుండ, మంగళ వాద్యములతో బయలుదేరి సర్కారుహుకుం ప్రకారంగా పినోళ్లబజారుకు వచ్చుసరికి ౫-౬వందలమంది ముస్లింలు దాడామందు మారణాయుధయుక్తంగా నిలబడి, రోడ్డుపైనుండి పోనీయమని నిరోధించిరి, అపై ప్రభుత్వమువారుఆచ్చటకేగి యిక్కడినుంచే హుకుం ప్రకారం పోవునని యెన్నిరీతుల బోధించినను వినక వారిపంతము చెల్లించుకొనుటకు సిద్ధముగానుండిరి అపై హిందువుల తీర్పునుంచి మ. రా. శ్రీ దేవ్రలపల్లి వెంకట నలపతిరావుగారు, భూపతిరామన్నగారు కొమరవెల్లి లింగన్నగారు అచ్చటికిపోయి ప్రభుత్వమువారిని హుకుం ప్రకారం తామీలుచేయుమని అడిగిరి వెంటనే ప్రభుత్వమువారు వారినందరిని సంజాయించి దేవోత్సవమును నిరాటంకముగా పంపివేసిరి-అపై కొంతదూరముగా నే యీసంఘమునుండి రా శ్రీ భయిసాహీరాశింగ్ అల్పకంకేగా నొక మదోన్మత్తుడియుడు వానిఅనుచరులతోవచ్చి, రథోత్సవము నాతనివద్దనుండి అకస్మాత్తుగా లాగుకొని పారిపోయెను- వెంటనే ఆ కేడు సంఘమునకు తెలియపరచ సంఘమువారు సేవనాపుటకై సత్యాగ్రహముచేసిరి ఆపిమ్మట యీ విషయము ప్రభుత్వమువారు తెలుసుకొని ఖచ్చితము రేపు విచారించి యిప్పించెదమని మీయరథచోరు నిజామతీయుడనియు చెప్పిరిఅందుకుసంఘమువారు సమ్మతింపనందున పోలీసరూపాయీలు నిచ్చెదమనియు, లేకున్న వేరొకతల్వారిచ్చెదమనియు నడిగిరి-కాని దానికిగూడా సమ్మతింప రైరి-ఇంతలో దొరికినదియని, యీతల్వారు మాదే యని ప్రభుత్వమువారు తెచ్చియిచ్చుటచే రథమునడచుట కారంభించెను- ఆతల్వారాతనిది కాకపోవుటచే, మరల రథమాపబడెను- అపై ప్రభుత్వమువారు సంఘమునుసంజాయించి తప్పక యిప్పించెదమని పోలీసు మొహతెమీను గారి అనుమతిన బేకీయనిస్పెక్టరుగారు రొక్క చీటీని వ్రాసి యిచ్చిరి- అపై జయజయధ్వనులతో మధ్యనచిన్న యాటంకముకలిగినను నిరాటంకముగా శ్రీశ్రీశ్రీ గణపతిమహాదేవుడు జలప్రవేశమొనరించెను-

సనాతనుల వ్రేలి ముద్రల సందడి

ఆబాగారా నాటి "దివ్యవాణి" పత్రికలో సిరిసిల్లతాలూకాలోని గ్రామాలలో, ప్రతిగ్రామమునకు ఒకరిపేరుతీసుకొని బాల్యవివాహ నిషేధశాసనమును ఖండించినట్లు ప్రకటింపబడినది-అది సరియైనసంగతికాదు- ప్రతిగ్రామములో ఈ శాసనమును తక్షణమే అమలుకావలెనినదని రూఢిగాపలుకువారు అత్యధికముగగలరు- ఒక గ్రామము పేరుతీసి ఆగ్రామములో ఎవరినోఒకరిపేరు వ్రాసి ఈశాసనమును ఖండించినట్లు వ్రాసినారు- అదొకవ్యక్తి ఖండించిన తక్కిన గ్రామప్రజలు ప్రతికూలురన్నమాట- ఈ తాలూకాలో ఎక్కడనైనాగాని సభలుజరుపలేదు తీర్మానము అంగీకరింపబడలేదు-కాని చదువురానివారి చేతిముద్రలు ఏవో సంగతులు బోధించి వేయించుట గలదు- ఈచేతిముద్రల మోసములుఅన్నిచోట్ల మాయావరగు "లక్ష్మీపురము"లోజరిగినట్లె జరిగినది-కావున సిరిసిల్లతాలూకా ప్రజలకు మనవిచేయునదేమన వీరిక ప్రతిగ్రామములో ఒక వ్రేలిముద్రగూడా వేయకుండ ప్రయత్నించెదరుగాక!

ఇట్లు

యస్. భూపతిరెడ్డి

పరన పుందిరావసరము

(ఒక విలేఖరి) కన్యకపల్లి (జాగీరు) ౧౩-౧౦-౪౦ ఫ

కన్యపల్లితాలూకా శ్రీపురములోని జాగీరుగ్రామము కన్యకపల్లి శ్రీపురముతాలూకా అంత్యమున దక్షిణదిశకు తాలూకా చెన్నూరుకుఉత్తరభాగమున నున్నది ఇచ్చటికి శ్రీపురము తాలూకాలోని ఏపోస్టుఆఫీసుకూడా దగ్గరగాలేదుగాని చెన్నూరు తాలూకాలోనున్న నెన్నెల తపాలాఫీసుమాత్రము మూడుమైళ్ళదూరమున నున్నది ఇచ్చటికి టప్పా ఈఆఫీసువలననే చేరును ఆయిదేశ్ప్రకిందటనే "అజుమాయిష్ సదర్సా" తీసివైచిరి ఇచ్చటి కుటుంబములు వేయిసంఖ్య గానున్నవి వీరిలలో "అతిథిసత్కారమను" గొప్పవిశేషముగలదు ఇచ్చటి జాగీరుదారులగు శ్రీ నల్లగొండ పుల్లయ్యగారు దినమూ యెందరు అతిథులువచ్చినా వారియింటికివచ్చినివసించినను వారిని నిరాకరింపరు శ్రీవెంకటేశ్వ రాజేశ్వర,ఉమామహేశ్వరులయాలయములుమూడునుకలిసియున్నవి

ఆంధ్రుల క్షేమనిమిత్తమై లోకులకు పుస్తకపత్రికా పఠనమునంకు ఇచ్చపుట్టునట్లు చేయుటకు ఒకగ్రంథాలయము స్థాపింపవలసి యున్నది గ్రంథాలయస్థాపనకొరకైస్వంతభవనముకూడ శ్రద్ధపుచ్చుకున్నచో అవుతుంది ఇందులకు హన్మంతరావుగారు రాధాకృష్ణారావుగారు శ్రద్ధవహించుట మిక్కిలి యావశ్యకమైయున్నది

సనాతన ప్రచారకులకు ఉద్వాసన

బద్దెనపల్లి ౧౨ ఆశ్వీ-

ఇచ్చటికి సనాతనసర్వ సంఘమునుంచి బాల్యవివాహమే మంచిదని ప్రచారము చేయువారువచ్చిరి-గ్రామాధికారులు, వెలమదొరలు పలుకుబడిగల ఇతర రైతులు నుగిలరు- అందరును వీరికి బుద్ధిచెప్పి వెళ్ళగొట్టిరి- ఒక్క గరిపల్లి రామయ్యగుప్త అను కోమటని బ్రతిమాలి ప్రార్థియపడి సంతకము పెట్టించుకొని వెళ్ళిపోయిరి- ఊరిలో అందరును ఈసనాతన ప్రచారకులకువ్యతిరేకులే- ఈతాలూకాలో అన్నిగ్రామాలలో వీరు చాలావరకు అసత్యపు తప్పుడుసంతకాలనే సేకరించినారని నేను ఋజువుచేయగలను-

ఇట్లు

యస్. భూపతిరెడ్డి

Khan and Sons

హర్కారే అభియోగం

హైదరాబాదు(దక్కన్), ఆబాన్ ౧౯

నాగపూరు నివాసియగు హర్కారే బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మూశైనఉపన్యాసం హైద్రాబాదునగరంలో ౧౭౦౦మంది గలసభలో చాడించి పోలీసువారిచే పట్టుబడి ఇప్పుడు విచారణలోనున్నడని తెలుపబడినది. పోలీసుపక్షాన సాక్ష్యాలుతీసుకొనబడుచున్నవి. ౧౭ఆబా౯నాడు సదరమీ౯ రాఘువేంద్ర రావుగారి సాక్ష్యము గైకొనబడెను. నిందితునిపక్షాన పండిత్ అంబాదాసరావుగారు వకాలతుచేయుచున్నారు. వారు సదరమీనుపై అడ్డసవాళ్లువేయగా అతడిట్లు జవాబిచ్చుచున్నాడు. నేను ఉపన్యాసంయొక్క నోట్సు తీసుకొన్నాను. వాటినిబట్టి నిందితుడు జనులపై తన అభిప్రాయాలు మాపుచు తనభావాలను పసందుచేయునట్లుగా (యుచుండెను ప్రతివాడును ఒకవిశేషమైన భావాలుకలిగి ఉంటాడు. నేను భగవద్గీత చదువలేదు. నాపైన నిందితునిఉపన్యాసం ప్రభావంచేయలేదు. అయితే ఉపన్యాసంయొక్క ప్రభావం అందరిపైన ఒకేరీతిగానుండదు. శ్రోతలపైన అతని ఉపన్యాసం ప్రభావంచేసినదని నాఅభిప్రాయం. మహారాష్ట్రులచరిత్ర నానాభాషలలో వ్రాయబడినది. నేనుమాత్రం చదువలేదు. ఒక్కొక్క చరిత్రకారునికి ఒక్కొక్కఅభిప్రాయం ఉంటుంది. నిందితునిఉపన్యాసం పూర్తిగా ఇప్పుడు నేను అప్పగించజాలను. నేను అతని ఉపన్యాసమును ఉద్రేకంతోవినలేదు. నెమ్మదిగా వినినాను. పత్రికలను ఇంగ్లీషువారియొక్కయుజర్మనులయొక్కయు నష్టాలనుచదివినప్పుడు నాకేమిన్నీ అనిపించదు. నేను హిట్లరువ్రాసిన "నాఆందోళన" అను గ్రంథంచదువలేదు. బహిరంగసభల నియమావళియేమిటో నాకు తెలియును. నేనుఫౌజ్దారీ జాబితాను చూడనేలేదు. మేముచేసేపనులు ఒక రహస్యగ్రంధములో ఎక్కించుతాము. నిందితుని ఉపన్యాసం కొందరికి బాగాఉండింది. కొందరికి అట్లుండలేదు. నేనుపోలీసులలో ౧౬.ఏండ్లనుండి పనిచేయుచున్నాను. నాఉద్యోగంలో నాకు మంచిఅనుభవంఉంది. నేను పత్రికలలో మాస్తూఉంటాను. డంకర్కులో ఏమైందో నాకు తెలియదు. నాజ్ఞాపకశక్తి బాగానేఉంది. ఏదైన ప్రత్యేకతఉంటే జ్ఞాపకం పెట్టుకుంటాను. ఈడంకర్కు కథ నాకుజ్ఞాపకంలేదు. దాన్ని చదువనూలేదు. (ఈవిధమైనసవాళ్లు చేయవద్దుఅని కోర్టుఆజ్ఞాపించినందున నిందితునివకీలు ఈప్రశ్నమార్చెను) తర్వాత నిందితుడుఉపన్యాసం చదివి వినిపించి సదరమీనునిట్లడిగెను. ఈఉపన్యాసంలో ఏభాగాన్ని నీవుఆక్షేపించుతావు. దానికి జవాబువచ్చినతర్వాత మరలకొన్ని ప్రశ్నలువేయబడెను. నాయెదుటతప్పుచేస్తే అది పోలీసువారి అధికారంలోనినేరమైతే నేనుపట్టుకోగలను. నిందితుడుచేసిననేరము పోలీసులు పట్టుకొనే నేరంకాదు. అయినా ఖుఫ్యాలకీపనితో అవసరంలేదు. జేరుపోలీసువారు పట్టుకొందురు

అటుతర్వాత పార్థసార్యుండు తీసుకొన్న నరసింగరావుఅను జమేదారుపై అడ్డసవాళ్లు వేయబడెను. వాటికిట్లు జవాబిచ్చెను. హైదరాబాదులోవచ్చే మరాఠీపత్రికలతర్జుమా నేనేచేస్తాను. నిందితునినోటినుండి మరాఠీమాట ఎట్లుబయటపడెనోఅట్లట్లు నేను తర్జుమా చేసుకొని పార్థసార్యుండులో అప్పుడే వ్రాసుకొన్నాను. (ఇంకను విచారణ జరుగుచున్నది)

హంపీ విరూపాక్ష శంకరాచార్యశరన్నవరాత్రములు

అదిలాబాదుజిల్లా నిర్మలతాలూకా నిర్మల గ్రామములో బ్రహ్మపురివీధిలోవుండే ధర్మశాలలో శ్రీ శరన్నవరాత్ర మహోత్సవం విక్రమసంవత్సర ఆశ్వీజశుద్ధపాడ్యమి బుధవారం తారీకు ౨౫-౧౦-౪౦ మొదలుకొని శుద్ధదశమి గురువారం తారీకు౧౦-౧౦-౪౦ వరకు సాస్త్రోక్త విధానముగా పింపబడును విశేషవైభవములు దర్శనార్థముజరుగును ఆహ్లాదకరముగా నుండును.

హైదరాబాదు నిమ్న జాతులసభ

హైదరాబాదు(దక్కన్) ఆబాన్ ౧౯

౧౧,౧౭ తారీకులలో హైదరాబాదు నగరమందు చాదర్ఘాటులోనున్న ఆదిహిందుసాంఘిక సేవాభవనములో రాష్ట్రనిమ్నజాతియుల సభ డి॥ ॥ అరమూదు అయ్యంగారి అధ్యక్షతలో జరుగనున్నదని ఆహ్వానసంఘాధ్యక్షులగు బి. శే. శ్యాందాసుగారు తెలుపుచున్నారు

---

౪౫ దినాలు పోలీసువారి నిర్బంధములో!

హైదరాబాదు (దక్కన్), ఆబాన్ ౧౯

ఖమ్మంనుండి ఆంధ్రమహాసభాధ్యక్షుని కొండాలో నాకుఒక దీర్ఘలేఖఅందినది. అక్కడ ౧౫గురు యువకులను ఏదోనేరాలోక్కన్నపై అరెస్టుచేసినట్లుగను, ఒక నెలపదిహేనురోజులవరకు ఏవిచారణలేక పోలీసువారికస్టడీలోఉంచి కుదకు(౫) గురిని హైదరాబాదకు మిగతవారిని వరంగలుకు తీసుకొనివెళ్ళినారనియు చాలా. చేసినకోప టుబడినవారిపక్షమున వారివారి తల్లిదండ్రులు బంధువులు, కేసులో పైరవీచేసుకొనుటకై వేచికొనియుండిరనియు ఆలేఖలో తెలుపుచు తల్లిదండ్రులు, ఈ సందర్భమున ఆంధ్రమహాసభ స్థాయిసంఘపక్షమున ఏమైనసహాయముచేయించమని కోరినారు ఈవిపరీత సంఘటన సందర్భమున నేను ప్రభుత్వమువారి దృష్టికి తేవలసిన ఒకవిషయమును వదలివేయజాలను సాధారణచట్టముల ప్రకారము కోర్టువ్యవహారము జరుపనందున వ్యక్తులస్వాతంత్ర్యమునకు భంగముకలిగినసందర్భములలో ఏపరిస్థితులలో ఏకారణములవల్ల ఏఏచట్టములననుసరించి అరెస్టుచేసి కస్టడీలోఉంచబడిరో వాటిని ప్రభుత్వమువారు ప్రకటనచేయుట ఉచితము అటుల ప్రకటించిన యథార్థపరిస్థితులు తెలిసి ప్రజలలో అశాంతి, అలజడికి తావుండదని ప్రభుత్వమునకువిన్నవించుచున్నాను ఇపుడు పట్టుబడిన ఖమ్మంనవయువకులగురించి ప్రభుత్వము సానుభూతితో పరిష్కారము చేయగలదని విశ్వసించుచున్నాను

(మం.) రామచంద్రరావు

బాల్యవివాహసంతకాల బేరము

లక్ష్మీపురము, ఆబా౯ ౧౭

ఈగ్రామము సిరిసిల్లకు సమీపమునగలదు కొలదిరోజులక్రిందట మానాయినగారు, నేను లేనిసమయమున్నూ, మాకు సమీపగ్రామమగు గోపాలపురనివాసి, నమిలికొండ రంగాచార్యుల శిష్యుడగు లక్ష్మీనారాయణకోమటి సంతకాలబేరానికవచ్చెను వారుకొన్నిమాసాలనుంచి వేములవాడ జాగీరులో చిన్నదుకాణముపెట్టుకొని జీవించుచుండెను కొందరుబ్రాహ్మణులు నీకక్కవంగాభము మాపించెదమని, ఒకసంతకానికివేయుముద్ర, ఒకవూటకలము కొనియిచ్చి కొంతడబ్బిచ్చి, ఊరూరుతిరిగి, చిన్నబాలురనక బాలికలనక, స్త్రీలనక పురుషులనక మాలలనక మాదిగలనక (సనాతనులకు హరిజనులపై ఎంతిదయ పాపం) బాల్యవివాహనిషేధశాసనమునకు ప్రతికూలముగ సంతకాలు తీసుకరమ్మనిరట ప్రతిఫలము వెయ్యిసంతకాలకు మూడుకూపాయిలట' కోమటి ఈసంగతి గ్రామజనులతోచెప్పెన

లక్ష్మీనారాయణ మాయూరికివచ్చి గ్రామజనుల మోసముచేసి కొన్నిసంతకాలు తీసుకవెళ్ళిరి నేను మాతండ్రిగారును గ్రామాంతరము బోయియుండుసమయమునవచ్చి, ఒకచిన్న బాలికగల చదువురానిరైతునుబట్టి, తప్పుడుమాటలుచెప్ప మనిబూని మారేడు గాయజేసి చిన్నపెద్దలచే కొలదిసంతకాలుతీసుకవెళ్ళిరి నేనుతిరిగివచ్చి మాగ్రామజనులకు సర్కారువారు అమలుపెట్టబోవు బాల్యవివాహశాసనము గూర్చి శాస్త్రాధారము మాపించి బాల్యవివాహ దుష్ఫలములు దురాచారాలు చెప్పగా మోసముచేసి సంతకాలుపెట్టించుకపోయిన కోమటినితిట్టిరి నేనువ్రాసినదరఖాస్తు "బాల్యవివాహనిషేధము తక్షణమే కావలయును" అనుదానిపై మాగ్రామజనులందరు సంతకాలుపెట్టిరి

లక్ష్మీనారాయణ వేములవాడజాగీరు బ్రాహ్మణులు నియమించినట్లు గోచివారట ఈజట్లంతియు గ్రామగ్రామము తిరిగి చదువురాని పజల మోసముచేత చేతిముద్రలు తీసికొనుచున్నారు అయినచో ఏగ్రామములో ౫౦, ౬౦ మంది సంతకాలు వేయించిన లెక్కన ౧౦౦౦౦, ౧౫౦౦ మంది ప్రతికూలురనగా యుక్తము, ఈ గూఢ ము ను వీరుగ్రహించుటలేదుగదా!

ప్రభుత్వమువారికి సవినయముగా మనవిచేయునదేమనగా, ఈమోసగాండ్రు ప్రతిగ్రామములో కొన్నిసంతకాలుచేసి తెచ్చిన లెక్కనవారందరు ప్రతికూలురని, బాల్యవివాహ నిషేధశాసనము తిరస్కారము చేయగలరని గ్రహించి దానిని నిరాకరించవలయును

ఇట్లు
యస్. భూపతిరెడ్డి

యుద్ధ పరికరాల వ్యయము

ఈకాలపుయుద్ధములో ఆకాశములో యుద్ధముచేసే విమానాలున్ను భూమిమీద యుద్ధముచేసే నావలున్ను భూమిమీద నడుచుండుకాల్బలము టాంకులున్ను, తోపులున్ను, బాంబులున్ను నానావిధాల మారణయంత్రాలున్ను ప్రయోగింపబడుచున్నది కొత్తకొత్త మారణయంత్రాలు కనిపెట్టబడుచున్నవి వాటికి కొత్తకొత్త పేరులు పెట్టుచున్నారు అవన్ని ఇంగ్లీషు జర్మన్ భాషలలోనిపేరులు ఇంగ్లీషు చదువుకొన్నవారికే ఈపేరులు యీపదాల అర్థాలు సరిగా తెలియనప్పుడు ఇంగ్లీషురాని పల్లెటూరువారేమి అర్థంచేసుకుంటారు

మాకు అర్థమైనంతవరకూ ఈక్రింద కొన్ని యుద్ధసాంకేతికపదాల సగహరించి వాటికిఅర్థ వ్యయాన్నికూడ మా ఇతుము

రెజిమెంటు. గొప్పసైన్యానికిపేరుఉండును

బెటాలియన్ . రెజిమెంటులో ఒకభాగము

ఆంటీ ఏయిర్ క్రాఫ్టుతోపు. విమానాలను పడగొట్టేతోపు

బ్యాటరీ. తోపులవరుస

టాంకు. దీనిని గతయుద్ధంలో ఇంగ్లీషువారు కనిపెట్టినారు, ఒకపెద్ద మోటారుబస్సుకన్న పెద్దదిగాఉండును దానిచుట్టుగా మరలుపాతలు మందుగుండు ఉండును నిముషానికి వేలకొలదిగుండ్లను కాల్చును

స్క్వాడ్రన్ . కొన్నివిమానాలను ఒక గుంపుగా చేర్చినదానికి పేరు పెట్టినారు

బాంబర్ . బాంబులను పడవేయు యుద్ధవిమానము

ఫైటర్ . విమానాలలో ఒకరకము

ఎస్కార్టు. రక్షణకై వెంటబోవునావ

ట్రాలర్ . ఒకవిధమగునావ

టార్పెడో. సముద్రము పలిభాగములో పోవునట్టి జర్మెనీ. నావలనుండి శత్రువుల నావలను పగులగొట్టుటకై ఉపయోగించుఆయుధము ఈటార్పెడో ఒక సిగరుమట్ట ఆకారముగానుండును చాలాపెద్దదిగాఉండును, దానిని శత్రువుడపైకి కాల్చుదురు అదివాటికితగిలి ఎప్పకొనిపోవును. ఆదెబ్బతో నీడపాలిపోవును

ధ యుద్ధపరికరాలకు అగుఖర్చులు ఈక్రింది విధముగానున్నవి

సైన్యము. సంవత్సరంఖర్చు

హిందూస్థానీ గుర్రపుదళము	౧౦లక్షల	౫౦వేలు	
రెజిమెంటు			
" కాల్బలము			
బెటాలియన్	౬	,, ౫౦	,,
ఆంటీఏయిర్ క్రాఫ్టుబ్యాటరీ (నాలుగుతోపులు)	౬		
ఫీల్డుబ్యాటరీ	౫	,, 20	,,

ఒక్కొక్కటి సిద్ధముచేయుటకు అయ్యేఖర్చులు

క్రూయిజర్ టాంకు	౧లక్ష ౫౬వేలు	
చిన్నటాంకు	౬౦	,
ఆంటీ ఎయిర్ క్రాఫ్టుతోపుగంట ౨ ,	౮౫	,,
మిషన్ తుపాకి (గన్)	౨	,,

విమానాలు

విమానాల స్క్వాడ్రన్ ౧కి	౪౫లక్షలు	
ఏయిర్ క్రాఫ్టు ౧కి	౨ ,	౩౧ వేలు
బాంబర్లు		
౧ స్క్వాడ్రన్	3౫	,
ఫైటర్ ౧స్క్వాడ్రన్	33	,, ౫౦ ,
విమానాలలోని తుపాకి ౧కి	౧౫౦ రూ॥	
బాంబు ౧ గాలికిగారు	౨౫౦	రూ॥

నావలు

ఎస్కార్టునావ	౫౫ లక్షలు
మందుగనులఊడ్చే ట్రాలర్ నావ	౫ ,
టార్పెడోపడవ	౬

---

౧౧ ఫకాలికాపాఠశాల
(కోహెడ్)

హైదరాబాదు ఆబా౯ ౨౦

శ్రీ చానకరాంగారు తమమరణకాలంలో వారిగారిలను గవ్యవహమునుచేయ అను గ్రహించియుండిరి వారిమూదుండు శేటు రఘునాథదాసు గారు దొంగిగాలైన తమతండ్రిగారి ఆజ్ఞనుపాలించి ఇతరపాఠశాలలతోపాటు మాపాఠశాలకు విద్యాజనలోలురగు శ్రీరాజాబహదర్ వెంకటరామారెడ్డిగారిద్వార ౧౨రూపాయిలు అనుగ్రహించిరి గాన వారికి పాఠశాల పక్షమున అనేకకృతజ్ఞతలు చెల్లించుచు కీర్తిశేషులైన శేటుగారికి స్వర్గప్రాప్తిని గలుగచేయగలందులకు సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాము

జి. మాధవయ్య
గౌరవకార్యదర్శి

హరిజనులు మతంమార్పుట

ఔరంగాబాదులోచెరిన విభాడిఅనే గ్రామంలో ౧౫ ఆబా౯నాడు ౧౩ మంది హరిజనులు ముస్లిములైరి మహమ్మద్ ఉస్మాన్ సౌదాగరుగారు ఈ నౌముస్లిములకు బట్టలిచ్చి విందుచేసిరి ఈ నౌముస్లిములకు మతస్వీకారం చేసినతర్వాత బావులలో నీరక్కడనుండి తెచ్చుకొందురయ్యా అని అడిగిరి ముసల్మానులందరు ఏబావులలోనీరు తెచ్చుకొందురో వాటినుండి మీరున్ను నీరు తీసుకొనిపోవచ్చును అని సెలవైనది నౌముస్లిములకు కొత్తపేరుల నామకరణమయ్యెను వారికి ఇస్లాంనీతిధర్మాలు బోధింపబడెను ఆనాడు చుట్టుపట్లులనుండి ఈకృత్యాన్నిచూచుటకు చాలా మంది ముసల్మానులు వచ్చియుండిరి

(అజంన్యూసు)

గాంధీమహాత్మునికి ౭౨ వ జన్మదినపు కానుక

అక్టోబరునెల ౨వతేది గాంధిమహాత్ముని జన్మదినోత్సవసందర్భమున వారికి కానుకగా మహారాష్ట్రపక్షమున రూ౫౧౦౦౦లను, ఒకకోటి గజాల ఖద్దరునూలును ఇవ్వునట్లు మహారాష్ట్రప్రాంతీయ కాంగ్రెసుసంఘము వారుతీర్మానము చేసినారు

భారతీయుల చరిత్ర

భారతీయుల చరిత్రను సమగ్రముగాను, ప్రామాణికముగను వ్రాయించుటకై కాశీలో ఏర్పడిన 'భారతీయేతిహాసపరిషత్తు'వారు ఏవిధంగా ఆచరిత్రను వ్రాయించవలెనను దానినిగూర్చి ఒక ప్రణాళికను తయారుచేసినారు ఈచరిత్ర ౨౦ సంపుటములలో పూర్తిచేయబడును హిందీలోను, ఇంగ్లీషులోనుకూడ వ్రాయించబడును ఇందుకై దేశములో నాలుమూలలనుండు చరిత్రపండితులకు సహకారముచేయుటకై ప్రార్థనలంపబడుచున్నవి ఈపరిషత్తుకు డైరెక్టరైన రాజేంద్రప్రసాదుగారు ధనమును సమకూర్చినారు,

---

సింధులో లూటీలు

సింధురాష్ట్రంలో అరాజకస్థితి ఎక్కువగానున్నదని అనేకములైనవార్తలు వ్యాపించిచున్నవి ఇపుడుఅక్కడ చాదుజిల్లాలోని హెరోఖాన్ గ్రామంలో కొందరుబందిపోటుదొంగలు తుపాకులతోవచ్చి౩గంటలసేపు లూటీచేసి సామగ్రిని ఒంటెలపై తీసికొనిపోయినట్లు ఒకవార్త వచ్చినది ఒకహిందువునిమకాణం తెగులబెట్టిరట. ఆగ్రామంలోవారు చుట్టుప్రక్కలగ్రామాలలో తలదాచుకొనిరట

వర్తకోద్యోగసంఘము

(ఒక విలేఖరి)

వరంగల్ ౨౫-౮-౪౦ ఫ

నేటికి యీగ్రామమున "౨౦ భాగము" అను పద్ధతి యెంతమాత్రము లేకుండెను కాని దైవ కృపవలన జ్ఞానాభివృద్ధియు విద్యాభివృద్ధియు ప్రతిమనుజునకు గలుగుచున్నది, అట్టియభివృద్ధిగల, ప్రతిమనుజుడు దేశోద్ధరణకై స్వాతంత్ర్యము, రచన, మతము, ఇతరదేశోన్నతి వీటినభివృద్ధిపర చుటకు ప్రయత్నింపవలయును ఒకసంవత్సరము నుంచి గణపతమహాదేవునికై మంగళవారమున మార్కెటు, దుకాణములు మూయబడుచుండె ను దుకాణములలో పనిచేయుగుమాస్తాలు సుమారు ౩౦౦౦మంది గలరు. వారికి వారమునకొక సారి సెలవు ఉండవలెనని యభిప్రాయముండెను ఒకసంవత్సరము క్రింద (వర్తకసంఘము) స్థాపింప బడెను. ఇటీవల శ్రీరామ లింగేశ్వరాలయములో రెండుమూడు వేలమంది కలిసి శ్రీవేముల సత్యనా రాయణగారి అధ్యక్షతలో సభచేసిరి అౌతెటు అధ్యక్షులవారి గంభీరోపన్యాసము శ్రోతల వా నందాబ్ధిలో ముంచివేసెను అప్పట్లో అధ్యక్షు లవారు యీవిధంగానే సంఘమొకటి స్థాపించి నచో బాగుండునని సభికుల యభిప్రాయమునకై తెలిపియుండ సభవారు సమ్మతించుటచే యీసం ఘమునకు "వర్తకోద్యోగసంఘము" అనుపేరి డబడెను, ఇట్టిసంఘమున కధికారవర్గముకూడా నెన్నుకోబడెను.

అధ్యక్షులు శ్రీ మచూరిసోమయ్యశ్రేష్ఠిగారు, ఉపాధ్యక్షులు, శ్రీ తులసి అనంతరాములుగారు, కార్యదర్శి, శ్రీవేములసత్యనారాయణశ్రేష్ఠిగారు, సహాయకార్యదర్శి, పుప్పులవిశ్వనాథంశ్రేష్ఠిగారు మరియు ౧౫మంది కార్యనిర్వాహకసభ్యు లను ఎన్నుకొనిరి నిజాంసంస్థానంలో శుక్రవా రం సెలవు. బ్రిటిషుఇండియాలో ఆదివారము సె లవు. కాన పైఆదివారములలన కూర్సులు, బ్యాంకులు, బొంబాయిమార్కెటు మూతపడి యుండుటవలన వేరేనాడమైతే వ్యవహారమునకు నష్టదాయకమని ప్రతిఆదివార సెలవుకావలయున ని తీర్మానింపబడెను. ఆట్టితీర్మానము వర్తకసం ఘ కార్యదర్శులగు శ్రీ కొమరవెల్లి లింగన్నశ్రేష్ఠి గారికి పంపబడెను అంతటవారు సమ్మతించి మ రునటిరోజున శ్రీబొల్లంలింగయ్య శ్రేష్ఠిగారి భ వనములో కార్యనిర్వాహకసమితి సభ్యులు కూ డివచ్చిన తీర్మానమును పరిశీలించిరి అందులో

భారతదేశములో పారషూట్ల నిర్మాణము

భారతదేశములో పారషూట్లు నిర్మించుటకు కావలసినవస్తువులు, సౌకర్యములు ఎంతవరకు అందుబాటులోనుండుటో కనుగొనుటకై ఇండి యాప్రభుత్వమువారి సప్లయిశాఖవారు యత్నిం చుచున్నారు

ఇపుడు భారతదేశమును శత్రువులదాడినుండి రక్షించుటకు సైనికశాఖవారికి కావలసియుండు ౪౦౦౦౧ రకాలవస్తువులలో ౨౫౦౦౦వేల రకా లు యీదేశములో దొరుకుచునేయున్నవి అవి ఏవనగా ఆయుధములు, యంత్రసామగ్రి, గుడ్డలు యింజనీరింగుసామగ్రి మున్నగునవి ఇపుడువెక్కువ ౨౫౦౦ వేల రకాల వస్తువులుకూడ యీదేశము లోనే ఉత్పత్తిచేయుటకు కావలసిన పదార్థముల ను, కార్ఖానాలను ఎంతమాత్రము ఉన్నవోయని ఇండియాప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వాలను విచారించుచున్నారు

హాల్వెల్ స్మారకచిహ్నము

హాల్వెల్ స్మారకచిహ్నమును ఇంతవరకు న్న కోటనుండితీసివేయుపని దాదాపు పూర్తి యైనది ఇపుడు ఆడుగుభాగము మాత్రము తీయ వలసియున్నది దానిచుట్టుయుంకను రేకులకంచె పెట్టియున్నారు దానిని పుడు భాగములుగాతో యుచున్నారు, అకోసిస భాగాలను ప్రభుత్వభవ నమునకు సమీపమునందు సెయింట్ జాన్ చర్చి లో చేర్చుచున్నారు స్మారకచిహ్నము నచట నేయుంతురు,

ఈలోగా యీహాల్వెల్ సత్యాగ్రహ సంద ర్భములో అరెస్టుచేయబడి శిక్ష ననుభవించుచు న్న ౨౦౦మంది సత్యాగ్రహులు వారిశిక్షాకాల సమాప్తికిముందే విడుదలచేయబడినారు.

ఉగరు అనుకూలంగా రగురు ప్రతికూలంగా అ భిప్రాయమిచ్చిరి అంతట ఓట్లప్రకారం యీ సంఘమునకనుకూలంగాతీర్మానింపబడి ఆదేవిష యము యీభాద్రపద బ౧౩ ఆదివారం సాయం త్రం ౫ ఘంటలకు మహాసభగావించి అందులో ప్ర కటించెదమని వర్తకోద్యోగసంఘ కార్యదర్శుల కు తెలియజేసిరి

౧౦౦౦ సైకిళ్ల నిరోధం

సికింద్రాబాదు(దక్కన్)ఆగష్టు౧౯

గతవారం నగరసభాయివారు లైసెన్సులేని సైకిళ్ళతనిఖీ అకస్మాత్తుగాచేసిరి ఒక కొంత సేపటిలో ౧౫౦౦ సైకిళ్ళు పట్టుబడెను వీటికన్ని టికిని లైసెన్సులేకుండెను ఈసైకిళ్లవారి కందరికి కోర్టులో జుర్మానాలు విధింపబడెను

భారతదేశపు వేరుసెనగ వ్యాపారస్థితి

భారతదేశపు వేరుసెనగపంట చాలవరకు మ దరాసురాష్ట్రంలోపండును ఈపంట ఎక్కువ ఫ్రాన్సుకు ఎగుమతియగుచుండును కానిఫ్రాన్సు జర్మనీచేతిలో పడినతర్వాత అక్కడికిభారతదేశ పు వేరుసెనగపంట ఎగుమతులు సన్నగిల్లజేయబ డెను అందుచే దేశములో అమ్మకముకాక మిగి లియుండు పంటలగతినిగూర్చిఇండియాప్రభుత్వ వాణిజ్యశాఖవారు మదరాసుప్రభుత్వమువారితో ఉత్తరప్రత్యుత్తరములనుజరిపిరి తర్వాతఇండియా ప్రభుత్వ వాణిజ్యశాఖమంత్రి సర్ ఏ_రామస్వా మి మొదలార్యగారు మదరాసుకుపోయి అక్క డ వేరుసెనగపండించువారల ప్రతినిధులను, వే రుసెనగవర్తకులను ఎగుమతివ్యాపారము చేయు వారలను ఒకచోటసమావేశపరచిరి సభలోరెం డుగంటలకాలము చర్చలుజరిగినతర్వాతగతసంవ త్సరపుపంట మిగులకుండ అమ్మకమైనట్లును ఇ పుడు పంటసంగతిమాత్రమే చూడవలెననియు తేలెను పంటను దేశములో ఎక్కువగా విని యోగపడునట్లుచేయుట మంచిదని సభవారు తలచిరి

వైద్యులకును, రోగులకును ఒక ముఖ్యసూచన

శ్రీ దయానంద ఆయుర్వేదిక కాలేజి ఫార్మసీ [లాహోరు]

యందలి ఔషధములు నేను వాడి చూచినాను ఔషధములన్నియు శా స్త్రసిద్ధముగా తయారు చేయబడుచుం డుటచే శాస్త్రోక్తములగు గుణములను సరిగా చూపించుచున్నవి. ఆసవారిష్టము లు, చూర్ణములు, మాత్రలు, రసౌషధ ములు, లేహ్యములు, భస్మములు, విధి గుణదాయకము లగుటయేగాక ధరలు కూడా చాలా సరసముగానున్నవి. కేవ లము ఆయుర్వేద ఉద్ధరణయు కళాశాల నిర్వహణమును, యదార్థగుణములను బ యల్పరచి ఆయుర్వేద ప్రాశస్త్యమును ప్రచారమునకు తేవలయుననుతలంపుతో పనిచేయుచున్న ఈ "దయానంద" ఆయు ర్వేద ఫార్మసీ ఔషధములను వైద్యులు వైద్యేతరులను ఉపయోగించి ఆయు ర్వేద ప్రచారమునకు సహాయపడగలర నియు, పవ్యమైన గుణమును పొందగల రనియు తెలియజేయుచున్నాను.

నేదాల తిరుమల
వేంకట రామానుజస్వామి
శతావధాని, ఆయుర్వేదాచార్య
హైదరాబాదు-దక్కన్

నిజాంరాష్ట్రమువారు ఈక్రింది శాఖ నుండి ఔషధములను కొనగలరు.

హకీం జయరాందాస్
వైద్యరాజ
బ్రాంచి· దయానందఆయు ర్వేదిక్ కాలేజి ఫార్మసి
కోకీ బస్సుస్టాండు, సుల్తానుబజారు,
హైదరాబాదు-దక్కన్

జమాబంది మురాఫాతీర్పు

స్వ-వి)

లక్ష్మీపురము, ఆగష్టు ౧౧

వాది శింగిరెడ్డి వెంకటరెడ్డి, రైతు లక్ష్మీపు రము ప్రతివాది సర్కార్ఆలీ అవ్వల్ తాలూ కుదారు జిల్లాకరీంనగరము గారు ఈవిసంగా తీర్పుచేసినారు ఋజావు నిషాన్ ౧౧-౨ తీర్పు నిషాన్ ౧ ౫ ౯ ౨౯-౧౧-౪౯ ఫ "గతవత్సరము కటువుకా లమువల్ల కరువుగల ప్రదేశములకు ప్రభుత్వము వారు గస్తీనిషాన్ ౮ తేది ౨౫ దై ౪౯ ఫ నా డు పన్నుఅమాఫీ దయతో జారీచేసిరి దాని లో పారకంక్రంద భూములలో అన్నితరీ పొల ములున్నూ ముస్తర్కాలుగూడ చేర్చబడినవి ఆ జ్ఞలప్రకారము ముస్తర్కా పడావాఉన్న మాఫీయివ్వబడదు కాని ఈహుకుంప్రకారము ముస్తర్కాపారకంగా ఎంచబడినగి పారక మునకు సంబంధించిన న్యాయమే దీనికివర్తించు ను గిర్దావరు వ్యాఖ్యలో తహశీలు అభిప్రాయ ములో చెరువులో నీరులేనట్లు స్పష్టముగా తెలు పబడినది ఎప్పుడైతే చెరువులో చాలినంతనీరు సేద్యముకొరకులేదో ఏకసంవత్సరం కమీఅమల్ చేయవలసినది గతవత్సరము చెరువులు కుంటలు ఎండిపోవుటేకాదు, సాధారణముగ భావులు కూడా ఎండిపోయినవి గతవత్సరము కటువుకా లము దీర్ఘించియుండెను, సర్కారువారు అనే కరూప్యములు కరువుపనులలో ఖర్చుపెట్టిరి పై గస్తీననుసరించి రైతులకు పన్నులలో తక్కువ చేయవలసియుండెను ఈవిధమైనవి ఎన్ని మురా ఫాలున్నవో! దీనికిపూర్వము తీర్పుఆయినమురా ఫాలు కొన్ని ముస్తర్కామాఫు కానేరదని శిస్తు మోపబడినవి అన్నింటిని వేరువేరు సమకూర్చి పేషుచేయవలసినది ఒకేఆకులు ఒరువునిమిత్తం అన్నింటిలో మాఫీఆజ్ఞలు ఇవ్వగలరు కనుక తీ ర్పుచేయుటంరేమనగా మురాఫామంజూరుక్రింది నిర్ణయం రద్దు"

నోటు ఆంధ్రమహాసభవారి శ్రద్ధవల్ల శ్రీ పో లంపల్లి వెంకటరామారావు, బి-ఎ-ఎల్ ఎల్-బి వకీలుగారి వాగ్ధోరణివల్ల, ప్రభుత్వమువారి దయ వల్ల, నాఅదృష్టమువల్ల కరీంనగరంజిల్లా రైతు లందరికి గస్తీనిషాన్ ౮ చ॥ ౨౫ దై ౪౯ ఫ లాభముకలగజేసినది అందరురైతులు ... ము రాఫాచేయశక్తిగలవారు, నాబోటి నాల్గక్షరము లు నేర్చినవారిలో కొందరుమాత్రమే మురాఫా చేయగల్గిరి తక్కినవీగిరైతులగతిఏమి? నాగ్రా మములో నేనొక్కడనే మురాఫాచేసితిని, ము

పరిశ్రమాలయాల స్థాపన

హైదరాబాదు(దక్కన్)ఆగష్టు౧౯

మహామహిమాన్విత నిజాంప్రభువుగారు రాష్ట్రములో పరిశ్రమాలయాలనుస్థాపించి యుద్ధసహాయముచే యుటకు అనుగ్రహించియున్నారు, హైదరా బాదు యుద్ధపరికరాలు సిద్ధమై ఎక్కువయుద్ధ సహాయకారిగానుండుటకును పరిశ్రమల అభివృ ద్ధి యెక్కువగుటకును ఒకప్రత్యేకశాఖనుఏర్పా టుచేయుదురు స్లాటర్ గారు వ్యాపారపరిశ్రమ ల శాఖాధికారిగారికి సలహాదారుగా ఏర్పాటు చేయబడినారు మరియు ఒకప్రత్యేకసమితియు ఏర్పాటైనది ఇంకనుకొందరుఅధికారులు నియో గింపబడుదురు బ్రిటిషిండియా ప్రభుత్వమువారి తో సన్నిహితసంబంధము ఏర్పాటుచేయుటకై తాత్కాలికంగా మద్రాసు సప్లయిమిషనరు వద్ద ఒకరాష్ట్రాధికారి ఏర్పాటుచేయబడును. అ న్నిశాఖల కార్యదర్శులను రాష్ట్రములోని పరిశ్ర మల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధవహించుటకైకోర బడియున్నారు.

ముస్తర్కా కారణముతేని శిస్తు ఇంకెన్నోకలవు మాతాలూకాలో ౧౫౩ గ్రామాదులలో రై తులదుర్గతిపై కరుణదలంచి ప్రభుత్వమువారు తె లంగానాలో ఇట్టిపారపాట్లు సంభవించిన గ్రా మాదుల ఫయిసలపట్టీలబట్టి, ఇటువంటి మిగిలి రినవండుగులన్ని మాఫీఇవ్వగలందులకు మండ లాధికారులకుత్తరువు చేయగలరని ప్రార్థన తీద రైతుల యోగక్షేమములకై ఖాలుసా బందో బస్తులో లోపములుండుటచే దయామయులగు ప్రభుత్వమువారు గస్తీనిషాన్ ౮ చ॥ ౨౫ దై ౪౯ ఫ జారిచేసినారు, క్రిందిఅధికారులకుత్తరువు అయినదన్నమాట! క్రింది అధికారులు దీనిని జ్ఞప్తియుంచుకోవలయును సుభ్యాతాలుకుదారు గారు సర్కారునష్టమునకు భరించక ఈ గస్తీతో లికిపోలేదు శ్రీమండలాధికారిగారు మరచినందు న శ్రీ ప వెంకటరామరావుగారు బి ఏ బి. ఎల్ వకీలు శ్రీవారికి జ్ఞాపకమునకుతెచ్చి మురా ఫాలన్నీ మంజూరుచేయించినందులకు మాతా లూకా రైతులపక్షమున శ్రీవకీలుగారికి కృతజ్ఞ తావందనములు తెల్పుచున్నాను

ఇట్లు
శింగరెడ్డి వెంకటరెడ్డి రైతుమదూరుడు
యస్. భూపతిరెడ్డి

యుద్ధసహకారమునకు హిందూమహాసభషరతులు

బొంబాయిలో కార్యనిర్వాహకవర్గమువారి నిర్ణయము

అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గమువారు సెప్టెంబరు [illegible] తేదినాడు బొంబాయిలో సమావేశమైరి. అసలు అధ్యక్షుడును సావర్కరుగారు అస్వస్థులుగ నుండుటవల్ల డాక్టర్ మూంజీగారు అధ్యక్షతవహించిరి. మహాసభ కార్యదర్శియగు [illegible] గారు సావర్కరుగారికి వైస్రాయిగారికి ఇప్పటి రాజకీయపరిస్థితిని గురించి జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను సభవారికి చదివి వినిపించినతర్వాత మూంజీగారు తాను వైస్రాయిగారిని దర్శించినపుడు హిందూమహాసభ ఏషరతులపై యుద్ధములో సహకారముచేయుట కంగీకరించునో చెప్పినసంగతులను వివరించిరి.

వైస్రాయిగారితో మూంజీగారు తెలిపిన విషయాలు

భారతదేశమును మసల్మానుభాగము, హిందూభాగము అని రెండుగా విభజించమని ఇండియాప్రభుత్వమువారు నిర్ధారణగా ప్రకటించవలెననునది ఒకషరతు. వైస్రాయిగారి కార్యవర్గమును పెద్దదిచేసినపుడు ముస్లింలీగువారికి అందులో ఇద్దరుసభ్యుల స్థానములనిత్తుమని చెప్పినందువల్ల హిందూమహాసభవారికి ఆరుస్థానాలనీయవలెననునది రెండవషరతు. ఈఆరింటిలో ఒకటి సిక్కులకు, ఒకటి నిమ్నకులస్థులకు, తక్కిన నాలుగు హిందూమహాసభ ప్రతినిధులకు యుద్ధసలహాసంఘములోకూడ ఇదేలెక్కప్రకారము స్థానముల పంచవలెనేగాని ముస్లింలీగువారు కోరినప్రకారము సగముస్థానాలను ముస్లింలీగుకు ఇవ్వరాదనునది మూడవషరతు [illegible] ఈస్థానాలకు ఎవరిని నియోగించవలెనను విషయము హిందూమహాసభవారు నిర్ధారణగా ఎంపికచేసి తమ ప్రతినిధులుగ నుంచవలెనో [illegible] మాత్రమే తెలుపగలరు [illegible] గవర్నరు [illegible] ఆపేర్లతో [illegible] ను నియోగించుటకు వైస్రాయిగారిక ప్పుట అంగీకరించగలరనునది నాల్గవషరతు. హిందూమహాసభ ప్రతినిధులకు ముఖ్యమైన [illegible] విషయములను అప్పగించవలెనను [illegible] తు దేశరక్షణశాఖకు ఒకభారతీయుని మంత్రిగా నియోగించవలెను, అది వీలుకానిచో వైస్రాయిగారి అధ్యక్షతతో వారి కార్యవర్గమందు కొందరుసభ్యుల నొక [illegible] సంఘముగా నేర్పచి వారలకు దేశరక్షణశాఖ నప్పగించవలెననునది అరవషరతు. [illegible] అధికారులను తమ [illegible] నియోగించుటవాని అధికారులను నియమించవలెను. అపుడు హిందూమహాసభ ప్రతినిధులుకూడ అపనులకు గ్రహించవలెననునది ఏడవషరతు. ముస్లింలీగుకు ఆమోదముకాని ఏరాజ్యాంగమునుకూడ సార్వభౌమ ప్రభుత్వమువారు అమలుచేయరాదని ముస్లింలీగు కోరినదానికి అంగీకరించుచో, ప్రతిరాజ్యాంగమును తయారుచేసినతర్వాతగూడ దానిని పనికిరాకుండ త్రోసివేయుటకు ముస్లింలీగుకు [illegible] వ్యాయమైన [illegible] కార్యములు [illegible] [illegible] కలుగవలెనని [illegible] మూంజీగారు తెలిపిన [illegible]

[illegible] ప్రభుత్వమువారి [illegible] తమ పత్రములను [illegible] కార్యవర్గమందును, యుద్ధ [illegible] సభ్యులుగ నుండుటకు [illegible] ముడు [illegible] అడగలరని మూంజీగారు వైస్రాయిగారికిచెప్పరట. మూంజీగారు తెలిపిన [illegible] గంటలుచర్చజరిగెను.

సెప్టెంబరు [illegible] తేదినాడు ఉదయంగం [illegible] కుండి హిందూమహాసభ కార్యవర్గమువారు ఆలోచనచేసిరి. తీర్మానము నామోదించినారు. [illegible]

వైస్రాయిగారి కార్యవర్గములోను, యుద్ధసలహాసంఘములోను హిందూమహాసభ ప్రతినిధులు సభ్యులుగాచేరి బ్రిటిషువారి యుద్ధప్రయత్నములను [illegible] భారతదేశరక్షణకొరకు [illegible] భారతదేశరక్షణదేశము ఆత్మరక్షణయందు స్వతంత్రశక్తికలిగియుండుటయు సాధ్యముకాగలదు కాబట్టి హిందూమహాసభవారు [illegible] సంసిద్ధులేకాని భారతదేశమును రెండుగా చీల్చవలెనని ముస్లింలీగువారు చేసినతీర్మానము ఇండియాప్రభుత్వమువారు [illegible] ప్రకటించవలెను. వైస్రాయిగారి కార్యవర్గములో [illegible], యుద్ధసలహాసంఘములో [illegible] ముస్లింలీగువారికి [illegible] వైస్రాయిగారు చెప్పినట్లు తెలియుచున్నది. [illegible] కార్యవర్గములో [illegible] హిందూమహాసభవారు కోరు [illegible] ముస్లింలీగు [illegible] వైస్రాయి [illegible]

ఇండియాను బలిష్ఠము చేయుడు

దేశీయులకు ఒక ఆహ్వానము

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు రూ 10, రూ 50 రూ 100, రూ. 500ల మొత్తములకు ఇవ్వబడును పది సంవత్సరముల తరువాత ప్రతి 10 రూపాయలకు రూ 13-8 చొప్పున తిరిగి ఇవ్వబడును. సుమారు నూటికి 3¼ పాలుసరి కాంపౌండు వడ్డీ ఇవ్వబడును ఈ రాబడిమీద ఇన్ కంటాక్సు లేదు ఒక వ్యక్తి రూ 5,000లకు ఎక్కువగాని మొత్తమునకు తీసుకొనవచ్చును మీకు సమీపమున ఉన్న పోస్టాఫీసులో దరఖాస్తు పెట్టుడు.

మూరేసి రూపాయల మొత్తములకు ఆరు సంవత్సరముల డిఫెన్సు బాండులు జారీ చేయబడును 1940 సం ఆగస్టు 1-వ తేదీన ఒక్కొక్క నూటికి రూ 101లు తిరిగి ఇవ్వబడును వడ్డీ నూటికి రూ 3 చొప్పున ప్రతి ఆరు మాసములకు ఇవ్వబడును ఎవరైనను, ఎంత మొత్తమునకైనను తీసుకొనవచ్చును రిజర్వు బ్యాంకులో గాని, ఇంపీరియల్ బ్యాంకులోగాని గవర్నమెంటు ట్రెజరీలలోగాని దరఖాస్తు పెట్టుకొనుడు

50 రూపాయలకు పైబడిన మొత్తమునకు వడ్డీ లేని బాండులు ఇవ్వబడును ఇవి 3 సంవత్సరముల తరువాత తిరిగి ఇవ్వబడును. ఒక సంవత్సరము గడచిన తరువాత మూడు నెలల నోటీసులో తిరిగి ఇవ్వబడును మీ అవసరము రుజువు అయినచో ఎప్పుడైనను సరే తిరిగి ఇవ్వబడును రిజర్వు బ్యాంకులో గాని, ఇంపీరియల్ బ్యాంకులో గాని, గవర్నమెంటు ట్రెజరీలలో గాని దరఖాస్తు పెట్టుకొనుడు

నీ దేశముయొక్క భవిష్యత్తుకొరకు నీ ధనమును పెట్టుబడి పెట్టి, నీకును నీ కుటుంబమునకును స్థిరరక్షణ ఏర్పరచుకొనుము. నీ ధనమునకు ఇండియా గవర్నమెంటు [illegible] యిచ్చుచున్నది, దేశ ఆధారముల హామీ ఉన్నది.

ఇండియా సాయుధసైన్యమును వృద్ధిచేయుటకును, వాని [illegible] సహాయముచేయుటకును ఇండియా ఇచ్చిన ఆహ్వానమునకు [illegible] దేశమునకు సేవచేసి, నీ ధనమును వృద్ధి చేసుకొనుము.

ఇండియా డిఫెన్సు లోను తీసుకొనుడు

TG 615

ఇండోచైనాలో జపానుసేనల ప్రవేశము

చైనాసేనలు జపాను సేనలను తాకుట

ఇండోచైనాలో జపానువ్యవహారముల నడకనుగూర్చినవార్తలు ఒక్కతీరుగలేవు. కొన్నివార్తలు ఇండోచైనాలో ప్రవేశించుచున్న జపానుసేనలకును సంఘర్షణలు అంతేమైనట్లు తెల్పుచుండ, మరికొన్నివార్తలు క్రొత్తిసంఘర్షణలుదయించినట్లు తెల్పుచున్నవి. కొన్ని అంశములు మాత్రము నిర్ధారితములైనట్లు చెప్పవచ్చును.

జపాను ఇండోచైనాలో ఫ్రెంచిప్రభుత్వముయొక్క అధికారమునకు భంగము కలిగిగనని మాటయిచ్చి, సైనిక, నావిక కార్యములకై ఇండోచైనాలో ప్రత్యేకమైన సౌకర్యములను కోరిరి ఆసౌకర్యముల నొసగుటకు ఫ్రెంచిప్రభుత్వము అంగీకరించెను. ఈ ఒడంబడిక సెప్టంబరు ౨౨ వ తేదినాడు హానాయిలో కుదిరెను. ఈ ఒడంబడికను ఇదివరకు జపాను ప్రధాననగరమగు టోకియోలో ఫ్రెంచిరాయబారియు జపానుప్రభుత్వమువారును సంతకములు చేసినట్టి ఒక ఒడంబడిక ఆధారము జపానుకిపుడు ఇచ్చిన విమానకేంద్రస్థానాలు టోంకిన్ రాష్ట్రములో నున్నవి. ఈటోంకినురాష్ట్రము చైనాసరిహద్దులకు దగ్గరగానుండును.

ఈ ఒడంబడిక కుదిరినసంగతి సకాలమునకు ఇండోచైనాలో జపానుకిచ్చు సైనిక, నావిక, వైమానికకేంద్రాలను స్వాధీనపరచుకొనుటకై నియుక్తులైన అధికారులకు తెలియలేదు. అందుచే ౨౨ వ తేదిరాత్రి ౧౦ గం. లకే ఆసైనికాధికారులు తమసేనలను లాంగుసాంగువద్ద ఫ్రెంచిసైనికులపైకి ఉరికించిరి. ౧౧ గంటలసేపు అగి అగి పోరాటముజరిగెను. ఒడంబడిక కుదిరినసంగతి తెలిసినతర్వాత జపానుసైనికాధికారులు సేనలను వెనుకకు త్రిప్పియుండిరి ఆ ఫ్రెంచిసేనల నాయకుడగు లెఫ్టినెంటుకర్నల్ లో సెట్ గారు పోరాటములో మరణించినట్లును, ఆ ఫ్రెంచిసేనలు నిరాయుధములుగ చెయబడినట్లును వార్తలువచ్చినవి. మరల ౨౬ వ తేది మధ్యాహ్నము తర్వాత జపానుసేనలకును, ఫ్రెంచిసేనలకును పోరాటము ప్రారంభమై ౦ క్రియంతేయు జరిగినది దీనికి కారణము జపానుసేనలు లాంగుసాంగు ప్రాంతములో ఇండోచైనా సరిహద్దుకు ౧౨ మైళ్ళదూరములో నుండిన ఫ్రెంచిసేనలపై బడుటయె. ఫ్రెంచిసేనలమీదను, విమానాశ్రయాలమీదను జపానువారివిమానములు బాంబులు వేసినవి. ఆత్రివిమానాలలో రెండు ఫ్రెంచివారిచే క్రిందకూలబడెను. అందుచే ఆసరిహద్దుప్రాంతమునుండి ఫ్రెంచిస్త్రీలు, శిశువులు తొలగించబడుటకూడ ప్రారంభమయ్యెను అసలు జపానువారు చైనాలోగుండా ఇండోచైనాలోకి ప్రవేశించుట సెప్టంబరు ౨౨ వ తేది కుదుర్చుకొనబడిన ఒడంబడికను విరుద్ధమని ఫ్రెంచివారల వాదము. లాంగుసాంగు ప్రాంతములో ఫ్రెంచిసేనలు ఒడంబడిక కుదిరినసంగతి తెలియక జపానుసేనలపై బడెనని జపానువారి వాదము. ఈ పోరాటములలో ౧౨౦ మంది ఫ్రెంచి సైనికులు చచ్చినట్లును, ౨౦౦ మంది ఫ్రెంచి సైనికులు చచ్చినట్లును, ౨౦౦ మంది జపానీయులచే పట్టుకొనబడినట్లును జపానువారు చెప్పుచున్నారు. తుదకు లాంగుసాంగువద్ద ఫ్రెంచిసేనలు తోలగివేయబడినట్లు జపానువారు ప్రకటించినారు. మొత్తముమీద ౨౫ వ తేదినాటికి యీ వివాదమును జనరల్ నిషిహారాగారు సమ్మతిగా సర్దివేసిరి.

హైఫాంగులో ఫ్రెంచిఅధికారులను ప్రతిఘటించగా జపానుసేనలు ఇండోచైనాలోకి బలాత్కారంగా ప్రవేశించుటవల్ల ౨౨ వ తేదినాటి ఒడంబడిక రద్దుఅయినట్లు ఫ్రెంచివారు ఏంచుచున్నారని చెప్పిరి. అమెరికా ప్రధాననగరమగు వాషింగ్టనులో ఫ్రెంచిప్రభుత్వపు రాయబారియగు హెన్రీలేయేగారు జపానుసేనలు ఒడంబడికను వ్యతిరేకముగా ఇండోచైనాలో కొన్ని తావులను తాకినట్లుచెప్పి, ఫ్రెంచిప్రభుత్వమువారు ఇట్టిప్రయత్నములనన్నిటిని ప్రతిఘటించగలరని సెప్టంబరు ౨౨ వ తేదినాడు చెప్పిరి. ఇంతకు ఇండోచైనాకు బయటిచోటులనుండి హైఫాంగుకొంగునుండి ఓడల రాకపోకలు ఆపివేయ బడినవి. ఇండోచైనాకు టప్పావిమానాలు, ప్రయాణీకుల విమానాలు వెళ్ళుటకూడ ఆపివేయబడినది.

జపానుసేనలు చైనాలో దిగుట

సముద్రమార్గమున ఇండోచైనాలోనికి పోయిన జపానుసేనలు హైఫాంగువద్ద సెప్టంబరు ౨౬ వ తేదిన దిగినవి, ఇదియిట్లుండ ఇండోచైనాపై దాడివెడలిన జపానుసేనలను క్వాంగ్సీకి పైబడి దిశన చైనాసేనలు ఎదుర్కొనినట్లు ఒక వార్తవచ్చినది. ఫ్రెంచి ఇండోచైనాను ఆనుకొనియున్న చైనారాష్ట్రముగు యూనానుగులో ౨౦౦౦౦౦ చైనీయ సైనికులుంచబడినట్లు విషయజ్ఞులు అంచనాలుకట్టినారు. చైనాసేనలు ఇండోచైనానంతయు తామే ఆక్రమించుకొనుటకై ప్రయత్నించకపోవచ్చును గాని ఇండోచైనా సరిహద్దులనుదాటి అక్కడకొండలలో మంచి దుర్గస్థానములను పట్టుకొని యుద్ధము సాగించవచ్చును. యూనానురాష్ట్రమంతటను పరిపాలనము సైనికాధికారులకు అప్పగించబడినది

అమెరికాచర్య

ఆసియాప్రాంతములలో జపానుపటుకుబడి హెచ్చువుచుండుటవల్ల వానినానుకొనియుండు పసిఫికుసముద్ర ప్రాంతములో అమెరికా వారి స్వప్రయోజనికి దెబ్బతగులునుభయము అమెరికావారికిగలదు. అందుచే ఇండోచైనా జపాను కోరినదానికి లొంగిపోవుట అమెరికాకు ఇష్టముకాదని ఇదివరలోనే గమనించియుంటిమి జపానుఫ్రాన్సులకు ఒడంబడిక కుదిరిననాడే అమెరికాస్టేటు సెక్రటరీఅగు కార్డెల్ హాలుగారు ఇండోచైనాలో ఇంతవరకున్నస్థితిని బెదరింపులతో తలక్రిందులు చేయబడుచున్నదను అభిప్రాయమిచ్చిరి. మరియు అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు జపానుచర్యలకు నిరోధముకల్పించుటకై జపానుకు ఇనుపముక్కలు అమెరికానుండి ఎగుమతిచేయకుండ నిషేధించినారు. చైనాకు ౨౫౦౦౦౦౦౦ డాలర్లను అప్పిచ్చుటకు అమెరికా అంగీకరించెను. పోయినరెండేండ్లలో ఇచ్చియున్న అప్పుతోకలిసి చైనాకుఅమెరికాఇచ్చినఅప్పు మొత్తము ౭౦౦౦౦౦౦౦ డాలర్లగును. అమెరికాతో నేడికొనవచ్చుననియు జర్మనీకూడ ఆదేశని చేయవచ్చుననియు, కాబట్టి అమెరికా బ్రిటను, చైనాలకు యుద్ధసహాయము చేయుట అవసరమనియు ఘోషించుచున్నవి- అమెరికాఖండమందలి బోస్టనులో సెప్టంబరు ౨౫ వ తేది "అమెరికన్ లీగు" సమావేశమై బ్రిటను, చైనాలకు సహాయముచేయవలెననియు, జర్మనీజపానులకు సహాయముపంపకూడదనియు అర్థమువచ్చునట్లుగా దౌర్జన్యమునకు పూనుకొను దేశాలకు యుద్ధసామగ్రిఏదియు చేరరాదనియు, దౌర్జన్యమును ప్రతిఘటించుచున్న దేశాలకు సంపూర్ణసహాయము చేయవలసినదనియు ఒకతీర్మానములో ఆగ్రహము వెల్లడించినారు-

రష్యా వైఖరి

రష్యాప్రధాననగరమగు మాస్కోనుండి వెడలు "ప్రవ్దా"అను సోవియట్ పత్రిక జపాను ఇండోచైనాలో జపాను ప్రవేశించుటను సామ్రాజ్యకాంక్షతో చేయుచున్నపోరాటము అంతకంతకు వ్యాప్తిజెందుచున్నట్లు స్పష్టమగుచున్నదనుటకు నిదర్శనముగ్రహించి, తాయిలాండు జపానుతోకూడ చేయుటవల్ల పసిఫిక్ ప్రాంతములో బ్రిటీషువారి ప్రదేశాలకు నష్టము కలుగవచ్చుననియు, పసిఫిక్ ప్రాంతంలో ఆధిక్యతకై జపాను యత్నాన్ని ప్రతిఘటించుటకు అమెరికా సర్వసన్నాహములను చేసుకొనుచున్నదనియు తెల్పినది-

గోండులగోడు

బాబెఝరీ కాల్పులగురించి కొన్ని సరణలు

మరణించినవారు

అరోజే కాల్పులుజరిగినప్పుడు బబ్బేఝరీలో ౧౨ మంది చచ్చినారని రూఢిగా ఒక పోలీసు పటేలువల్ల తెలియుచున్నది. వీరందరిని పోలీసు అక్కడనే దహనంచేసి గురుతులేకుండా చేసిరనికూడ తెలియుచున్నది. ఆస్పత్రిలో ఏగురు మరణించినారు మంద్రుమాడలో నొకగాయపడినవాడు మరణించినాడు. గోండుఝుండాగూడలో నిద్దరు గాయపడినవారు మరణించినారు- వీరిద్దరి పంచునామాకూడ అయినదని తెలియుచున్నది- గడలపల్లిలో ఇద్దరు గాయపడ్డవారు మరణించినారని పోలీసుపటేలు రిపోర్టు. చిద్రకుంటలో ఇద్దరుమరణించినారని పోలీసుపటేలురిపోర్టు- మొత్తం ఇప్పటికి ౧౭ మంది చచ్చినారని తెలియుచున్నది-

పగలు ౧౧ గంటలకు కాల్చినారని తెలిసినదని చచ్చినవారు నూటికిపైగా నుండవచ్చునని పైకాజీగారంటారు.

రైతులకున్న కష్టాలు

ఖర్ పట్టీ, నాగర్ పట్టీ, చౌకీదా, (అంగాలు) ఫసల్ పట్టీ, కోళ్ళు గొర్రెలు, నెయ్యి, వెట్టిచాకిరి, బంచరాయిపన్ను గ్రామములకు కలిసియుంన మనాసూరా ఎడవులను నిర్ణయించుటవలన రైతులకు, వారిపశువులకు కదలుటకు మెదలుటకు కష్టమగును- దీనికవకాశముగాగొని జంగ్లాతు ఉద్యోగులబాధలు రైతులకు సుఖములేకుండా చేసినారు- పశువులహద్దులమదాటిన బంబరదొడ్డిలో తోలుట, రైతులు మహానూరాలో అడుగుపెట్టి కట్టెపుల్లలేరుకొని తెచ్చుకున్న చాలా చేస్తామని భయపెట్టుట జరుగును- ఈ పీడదపంఘటనలో పాల్గొన్నవారందరును ఇట్టిమహానూరా గ్రామాలకు చెందినవారే-

సుమారు ౧౦-౧౨ సంవత్సరములనుండి రైతులు ఆగ్రామపుభూములను కాస్తుచేసిరని సామాన్యంగా అందరు అనుకోవడం ౧౨౪౫ ఫసలీనుండివచ్చి ఆగ్రామంలో నివాసంచేస్తున్నట్టున్నా ౧౩౪౫ ఫసలీనుండి భూములు కాస్తుచేస్తున్నట్టు దాఖలాగలదని, ఆభూములన్ని ఆరణ్యాన్ని నరకిచేసినవి కావని భారతాభారాలకు అందులో సుమారు ౫౦ యొకరాలపట్టాభూములు కలవనీ తెలుస్తున్నది-

నేనిదివరకు పంపించినరిపోర్టునందు, ఈకాల్పులకు బాధ్యుడైన పోలీసుమొహతెమీరం, బీదరు నుండి అబాదలాఅయ్యి వచ్చినాడని వ్రాసియుంటిని- కాని అది పొరపాటు- వీరు రెండుసంవత్సరములకుముందు కాంగ్రెసు సత్యాగ్రహములో మహబూబునగరముజిల్లాలో అరెస్టులు చేయించిన మహబూబునగరము పోలీసుమొహతెమీరంగారు, ఆసిఫాబాదుకు మార్పుబడియున్నట్టివారు. ప్రస్తుతమున్న తాలూకాదారుగూడా మహబూబునగరమునుండి వచ్చినవారే-

—వి. ఎల్లారెడ్డి.

మ. ఘ. ప. నిజాం స్టేటు రైల్వే

1 అక్టోబరు 1940నుండి అమలులోనికివచ్చు ప్యాసింజరు బండ్ల రాకపోకల సంక్షిప్తపట్టిక.

[పెద్ద లైను]

(మార్పు చేయబడినది).

		2 ప్యాసింజరు	78 రేల్ కార్	22 మిక్స్డ్	4 ప్యాసింజరు	66 రేల్ కార్	12 ప్యాసింజరు
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
				ఎక్స్ప్రెస్ పర్లి వైజ్ నాథ్			
వాడి	పో.	3 28			11 47	15 12	
వికారాబాదు	వ.	6 18		20 2	14 10	17 32	
	పో.	6 26		20 17	14 18	17 35	
బేగంపేట్	,,	7 47		22 12	15 30	18 56	
హైదరాబాదు డి॥	వ.	8 5		22 30	15 45	19 8	
	పో.	8 21	12 12	22 44	15 53	19 11	19 40
సికింద్రాబాదు	వ.	8 40	12 44	23 25	16 24	19 36	19 57
	పో.	9 5	12 52				20 15
భువనగిరి	,	10 10	13 45			14 మిక్సుడు	21 16
కాజీపేట	వ.	12 22	15 19				23 5
							6 జి.టి. ఎక్స్ప్రెస్
బల్లార్షా	వ						21 31
	పో.					8 20	22 0
కాజీపేట	వ					14 52	3 8
						8 ప్యాసింజరు	
	పో.	12 32	15 21			15 34	3 38
వరంగల్	,,	12 43	15 31			15 46	3 49
డోర్నకల్ జంక్షన్	వ	14 30				17 36	5 23
	పో	14 48				17 50	5 38
బెజవాడ	వ.	17 48				20 50	8 40 మద్రాసుకు
	పో.	...					9 5

		1 ప్యాసింజరు		7 మిక్స్డు	11 ప్యాసింజరు	9 రేల్ కార్	5 జి.టి. ఎక్స్ప్రెస్	3 ప్యాసింజరు	21 మిక్స్డ్	17 రేల్ కార్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
బెజవాడ	వ	.		..			17 25 మద్రాసు నుండి			
	పో.	4 42		8 45			17 50			
డోర్నకల్ జంక్షన్	వ	7 58		12 34			20 39			
	పో	8 14		12 58			20 59			
వరంగల్	,,	10 5		15 37			22 47			16 32
కాజీపేట	వ	10 22		16 10			23 0			16 43
				13 మిక్స్డు						
	పో.			16 30			23 30			
బల్లార్షా	వ			23 0			4 51 ఢిల్లీకి పోవును			
	పో.						5 11			
కాజీపేట	వ.									
	పో	10 38			3 39					16 46
భువనగిరి	,,	13 8			5 33					18 23
సికింద్రాబాదు	వ.	14 30			6 36					19 15
	పో.	14 42	17 10		6 46	10 4		9 14	5 40	19 18
హైదరాబాదు డి	వ.	15 2	17 29	65 రేల్ కార్	7 14	10 17		9 42	6 7	19 32
	పో.		17 37			10 19		9 50	6 18	
బేగంపేట	,,		17 51			10 32		10 2	6 38	
వికారాబాదు	వ		19 28			11 50		11 24	9 3	
	పో		19 40	9 12		11 55		11 40	9 23	
వాడి	వ.		22 6	11 27		బీదరుకు		14 17	పర్లికి	

బ్రాంచి లైను బండ్లు

వికారాబాదు - పర్లి వైజ్యనాథ్ శాఖ

		21 మిక్స్డు	9 రేల్ కార్			10 రేల్ కార్	22 మిక్స్డు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
		ఎక్స్ప్రెస్ సికింద్రాబాదు	ఎక్స్ప్రెస్ సికింద్రాబాదు				
వికారాబాదు	వ	9 3	11 50	పర్లి-వైజ్యనాథ్	వ.		
	పో	9 23	11 55		పో.		8 50
మహమ్మదాబాదు-బీదరు	వ.	12 57	13 38	మహమ్మదాబాదు-బీదరు	వ.		15 35
	పో	13 44			పో.	15 42	16 30
పర్లి-వైజ్యనాథ్	వ.	21 50		వికారాబాదు	వ.	17 25	20 2
	పో				పో.	అగును	20 17
							సికిం.కు

డోర్నకల్ జంక్షన్ - సింగరేణి కాలరీసు శాఖ

		18 మిక్స్డు	20 మిక్స్డు.			17 మిక్స్డు.	19 మిక్స్డు.
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
డోర్నకల్ జం.	పో.	9 3	15 20	సింగరేణికాలరీసు	పో.	12 30	17 50
సింగరేణికాలరీసు	వ.	10 31	16 54	డోర్నకల్ జం.	వ.	13 40	18 56

డోర్నకల్ జంక్షన్ - భద్రాచలంరోడ్ శాఖ

		16 మిక్స్డు			15 మిక్స్డు
		గం. ని.			గం. ని.
డోర్నకల్ జం.	పో	8 8	భద్రాచలంరోడ్ ...	పో.	12 10
భద్రాచలం రోడ్	వ.	11 28	డోర్నకల్ జం. ...	వ.	14 36

[చిన్న లైను]

		39 షటిల్	35 ప్యాసింజరు	34 ప్యాసింజర్.	30 ప్యాసింజరు	41 షటిల్. / 32 ప్యాసింజరు
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
ద్రోణాచలం ...	పో	6 40	11 5			15 30
కర్నూల్ టౌన్	వ	7 53	12 15			16 47
	పో	37 ప్యాసింజరు	12 40			
మహబూబ్ నగర్	వ		16 27			
	పో	6 25	16 35			
హైదరాబాద్ యాం. జి	వ	9 52	19 22			
	పో.	10 1	19 27	6 12	16 40	18 50
సికింద్రాబాదు	వ.	10 20	19 47	6 41	17 3	19 15
	పో.			7 4	17 13	20 5
నిజామాబాదు	వ			11 38	22 10	23 54
	పో.			11 5		0 6
నాందేడ్	.	44		14 46	64 షటిల్.	2 43
పూర్ణా	వ.	షటిల్		15 33		3 27
	పో	19 35		15 53	6 8	3 47
పర్భని	వ.	20 57		16 36	6 58	4 22
	పో.	21 5		16 44	7 6	4 30
జాల్నా	వ	పర్లికి		19 45	10 37	7 10
					56 స్టీమ్ లారీ	
	పో			20 5	11 7	7 24
ఔరంగాబాద్	,,			21 39	13 15	9 1
మన్మాడ్	వ			0 35	రాక	11 57

		33 ప్యాసింజరు.	31 ప్యాసింజరు	55 స్టీమ్ లారీ		
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
మన్మాడ్	పో	2 35	12 55	13 53		
ఔరంగాబాద్	,,	5 17	15 48	15 56		
జాల్నా	వ	6 54	17 25	53 షటిల్	41 షటిల్	
	పో	7 14	17 40	16 18	ఎక్స్ప్రెస్	
	వ	10 0	20 16	19 35	4 0	
పర్భని	పో.	10 4	20 20	19 43	4 40	
	వ	10 15	20 57	20 30	5 11	
పూర్ణా	పో	11 5	21 25			
నాందేడ్	వ.	11 45	22 10	29 ప్యాసింజరు		
నిజామాబాదు	వ	14 50	1 28		36 ప్యాసింజరు	38 ప్యాసింజరు
	పో	15 20	1 40	4 15		
సికింద్రాబాదు	వ	19 56	6 13	9 47		
	పో	20 13	6 23	9 57	6 50	17 40
హైదరాబాదు యాం	వ	20 30	6 40	10 17	7 0	17 55
	పో				7 5	17 59
మహబూబ్ నగర్	వ	40			9 49	21 13
	పో	షటిల్			9 56	
కర్నూల్ టౌన్	వ				13 24	42 మిక్స్డ్
	పో	8 40			13 39	17 30
ద్రోణాచలం	వ	10 00			14 50	19 57

బ్రాంచ్ లైను బండ్లు.

పూర్ణా-హింగోలి శాఖ.

		45 మిక్స్డు			46 మిక్స్డు
		గం. ని.			గం. ని.
పూర్ణా	పో	6 20	హింగోలి	పో	11 25
హింగోలి	వ	10 0	పూర్ణా	వ	15 0

పర్భని-పర్లి-వైజ్యనాథ్ శాఖ.

		44 షటిల్	48 షటిల్			43 షటిల్	47 షటిల్
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
		ఎక్స్ప్రెస్ పూర్ణా		పర్లివైజ్యనాథ్	పో	1 20	6 0
				పర్భని	వ	4 0	5 40
పర్భని	వ	20 57			పో	4 40	
	పో	21 5	11 42			పూర్ణా కు	
పర్లివైజ్యనాథ్	వ	23 45	14 20				

నిజామాబాదు-బాన్సువాడ - బోధన్ శాఖ.

		50 మిక్స్డు	52 షటిల్			49 మిక్స్డు	51 షటిల్
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
నిజామాబాదు	పో	6 20	12 10	బోధన్	వ	9 20	14 0
బోధన్	వ	9 20	13 20	నిజామాబాదు	పో	11 20	15 10

(నోటు.- ఈ కాలములలో కొద్దిమార్పు జరుగవచ్చును.)

బై ఆర్డరు.

సంవత్సరము చందా
౬ హాలీ రూపాయలు
[illegible]
బ్రిటిషిండియాలో
సంవత్సరం చందా
౫-౮-౦ కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper that reaches the masses in the Dominions

Best Medium for Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Monday 30 September 1940** **Number 42**

సింగపూరులో జపానీయుల అరెస్టులు

బ్రిటిషువారి అధికారములోనిదగు సింగపూరులో ఇద్దరుజపానీయులు అక్కడి అధికారుల రహస్యాలను బయటపెట్టినట్లు అనుమానించబడి సెప్టెంబరు ౨౭వ తేది పట్టుకొనబడిరి ౨౭వ తేది మరికొందరుజపానీయులు పట్టుకొనబడియుండిరిగాని, తర్వాత నల్గురు విడుదలచేయబడిరి. సెప్టెంబరు ౨౭వ తేదిన లండనులో జపాను రాయబారి బ్రిటిషుప్రభుత్వ విదేశాంగశాఖ అండర్ సెక్రటరీతో ఈజపానీయుల నిర్బంధములను గురించి చర్చించినట్లు తెలియుచున్నది.

జిన్నా వైస్రాయిగారల సమావేశము

సిమ్లా, సెప్టెంబరు ౨౮

మధ్యాహ్నము మూడుగంటలకు [illegible] నిమిషములున్నదనగా ముస్లింలీగుఅధ్యక్షుడగు మహమ్మదలీ జిన్నాగారు రాజప్రతినిధి భవనమునకు బయలుదేరివెళ్ళిరి. రాజప్రతినిధికిని జిన్నాగారికిని సంభాషణలు [illegible] గంటలు ప్రారంభమై దాదాపు ౨½ గంటలసేపు జరిగెను. ౫-౪౦కి జిన్నాగారు రాజప్రతినిధి భవనమునుండి వచ్చివేసిరి.

నేటిసాయంకాలము పత్రికాప్రతినిధుల ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు సిమ్లానుండి వెళ్లిపోవు లోపలతాను తిరిగి రాజప్రతినిధిని చూడనని జిన్నాగారనిరి.

జిన్నాగారు వైస్రాయిసూచనను అంగీకరింపవచ్చునని, తమసూచనల నంగీకరించుటకు అనుకూలముగానున్న ముస్లింలీగుసభ్యులు ఆశతోనున్నారు. మెజారిటీని తమఅభిప్రాయమునకు మార్చవచ్చునని కూడ వీరు నమ్ముచున్నారు. ఇతరుల అభిప్రాయము అంతనిశ్చితముగాలేదు. వెంటనే వైస్రాయిసూచనల నంగీకరింపవచ్చునా లేక యింక కొంతకాలమువరకు వేచియుండి అప్పటి పరిస్థితులప్రకారము జరుపవలెనాయని వారు సంశయించుచున్నారు

జిన్నాగారు వైస్రాయితో మాట్లాడివచ్చిన తరువాత పంజాబుప్రధాని సర్ సికిందర్ హయాతుఖానుగారు జిన్నాగారితో చాలాకాలము మాట్లాడిరి.

వివరములు

జిన్నాగారు సిమ్లాలో వైస్రాయిగారితో సంభాషించినతర్వాత సెప్టెంబరు ౨౭వ తేదిన ఢిల్లీకిచేరిరి. అక్కడ అఖిలభారత హరిజనసంఘముయొక్క అధ్యక్షుడగు లాలామచిలాలుగారును, హరిజననాయకులగు బాబుజగ్జీవనరాం, మోధర్ సింగుగారలును ౨౮వ తేది ఉదయం సిమ్లాలో జిన్నాగారితో సంభాషించిరి అంతేగాక సర్దార్ సర్ మహారాజసింగ్ గారును, పంజాబు అసెంబ్లీ కాంగ్రెసు సభ్యుడగు దివాన్ చమన్లాలుగారును సెప్టెంబరు ౨౮వ తేది జిన్నాగారితో సంభాషించిరి

డాకారు ఆక్రమణకై డీగాలు విఫలయత్నము

జిబ్రాల్టరుపై ఘోరమైన దాడులు

సెప్టెంబరు [illegible] వ తేదినుండి ౨౬వ తేదివరకు వచ్చినవార్తలలో ఒక ముఖ్యవార్త డాకారు ఆక్రమణకై డీగాలుగారి ప్రయత్నమును గురించినది

ఈడాకారు అనునది పశ్చిమఆఫ్రికాలో ఫ్రెంచివారి సామ్రాజ్యమునకు రాజధానియును ముఖ్యపట్టణము. ఇది ఒక ఓడలరేవు. పశ్చిమయూరోపునుండి బ్రెజిలునకును, దక్షిణ ఆఫ్రికాకును పోవుమార్గములో ఆఫ్రికాయొక్క పశ్చిమపు కొనలోనుండు కేప్వర్డీకిచేర్పున ఇదిఉన్నది ఫ్రెంచివారి పశ్చిమాఫ్రికా సామ్రాజ్యపు గవర్నరుజనరలు ఈడాకారులోనే నుండును.

ఫ్రాన్సు జర్మనీకి లొంగిపోయిన పిమ్మటనుండియు డాకారులో ఫ్రెంచిప్రజలు డీగాల్ గారిపక్షములో చేరదలచుటకు తగినప్రచారముసాగెను, అందుపైడీగాల్ గారు తన అనుచరులతో నేర్పరచబడిన సేనతోను, వారివెనుకకొన్ని బ్రిటను ఓడలతోను డాకారుకు సెప్టెంబరు ౨౩వ తేదినిచేరిరి. ఫ్రెంచి ప్రభుత్వమువారు దీనిని ప్రతిఘటించుటకు నిశ్చయించిరి. టూలానునుండి మూడుఫ్రెంచిక్రూయిజర్లు, మూడుడిస్ట్రాయర్లు డాకారుకుచేరెను. డీగాలుగారిసేన వచ్చుచో, వారిపై ఫైర్ చేయవలసినదిగా ఫ్రెంచిప్రభుత్వమువారు డాకారుఅధికారులకు ఆదేశించియుండిరి

డీగాల్ గారు డాకారుకుచేరి ఫ్రెంచిఅధికారులను తమకు లొంగవలసినదిగా ఆజ్ఞాపించిరి. ఆ అధికారులు దానికి నిరాకరించిరి. డాకారులో డీగాలుగారిసేనలు దిగయత్నించెను. అప్పుడుడాకారు అధికారులు ఆసేనలపై ఫైరింగ్ చేసిరి. అనేకులకు గాయములయ్యెను. అనేకులు మరణించిరి. అందుపై ఫ్రెంచివారికి ఫ్రెంచివారితో ఫ్రెంచివారు పోరాడుటకు తాను కారకుడుగానుండుట బాగులేదనితలచి తాను తనసేనను మరలించుకొని పోతినని డీగాల్ గారి ఆఫీసునుండి ప్రకటనచేయబడినది. ఈసేనలను మరలించుటకు పూర్వము బ్రిటిషుఓడల నుండి శతఘ్నులు డాకారు అధికారుల [illegible] డెను [illegible] కారువద్దనుండిన ఫ్రెంచి యుద్ధనౌకలు బ్రిటిషు [illegible] బ్రిటిషుఓడల అధికారులు ఈ [illegible] కారు అధికారులు [illegible] దెబ్బ వేయవలసివచ్చినని [illegible] డాకారు అధికారులు [illegible] బ్రిటిషువారు దెబ్బ [illegible] ఫ్రెంచిభూభాగ గ్రామములను [illegible]

జిబ్రాల్టరుపై దాడులు

[illegible] సెప్టెంబరు ౨౪వ తేదినాడును, ౨౫వ తేదినాడును ఫ్రెంచి విమానాల నంటివి బ్రిటిషువారి అధికారములోనుండు జిబ్రాల్టరు కెక్కివచ్చి ఘోరముగా బాంబులను వర్షించినవి మొదటిరోజు ౧౦౦–౧౨౦ విమానాలు వచ్చి ౧౦౦ బాంబులనువేసెను. కొన్ని ఇండ్లు రోడ్లు పాడయ్యెను ఆవిమానాల్లో ఒకటి క్రింద రక్షకులచే పడగొట్టబడెను. రెండవరోజు ౩౦౦ బాంబులు రోడ్లపైనను, ఇండ్లమీదనుపడెను. కొంతప్రభుత్వపుసొత్తు నష్టమయ్యెను [illegible] విమానాలు క్రిందికిపడగొట్టబడినవి. క్రిందఒక ఓడ బాంబులచే నీటమునిగెను. సెప్టెంబరు ౨౬వ తేదినాడు లయన్సు రేడియో అధికారి ఒకడు "డాకారుపై బ్రిటిషు నౌకలు దెబ్బవేయుట మానిగనుక జిబ్రాల్టరుపై దెబ్బలుకూడ ఆపబడినవనెను

[illegible] ఫ్రెంచి ప్రభుత్వము జర్మనుసేనలకు లొంగినతర్వాత పోయిన ఆగస్టునుండి కొంగరుజర్మనులు క్రోమాన్ అను పోలీసు ఓడను పట్టుకొనుటకని చెప్పుచు ఈడాకారులో దిగియుండిరి. ఈజర్మనులు నిజముగా డాకారులో రహస్యములను పరిశీలించుటకు వచ్చిరనియు [illegible] అసలు జర్మనుసేనలు వచ్చిదిగగలవనియు [illegible] ముఖ్యులు తలచిరి. [illegible] డాకారును [illegible] ఫ్రెంచివారి పశ్చిమ ఆఫ్రికా సామ్రాజ్యము [illegible] జర్మనుల [illegible] బ్రిటిషు సామ్రాజ్యానికి [illegible] విమానాల [illegible] ములు జర్మనుల [illegible] [illegible] డీగాలు [illegible] యుద్ధసంబంధ [illegible] చేయుటకై డీగాల్ [illegible] చేయుచున్నారు [illegible] యున్నమయినది.

ముందు సంచిక

మహాలయపక్షమునకుగాను కార్యాలయము మంగళవారము మూయబడును. అయినను ముందుసంచిక ౮ పుటలగా వెలువడ గలదు.

గో. ప. సం

హంసరాజ్ గారు కనిపెట్టిన వైర్లెస్ రాటం. ఇది గాంధిమహాత్ముని పరీక్షలోనున్నది.

హిట్లరు తల్లిదండ్రులు

ఇటలీలో బ్రిటను యుద్ధము

ఇటలీలో బ్రిటను యుద్ధంలో సెప్టెంబరు ౨౪వ తేదినుండి ౨౫వ తేదివరకు వచ్చినవార్తలలో గొప్పవిశేషము ఏమియు లేదు

ఇటలీలో ఇటలీవారి [illegible] ఫిడ్డివారా పై సెప్టెంబరు ౨౪ [illegible] ఉదయము [illegible] తేది ఉదయము బ్రిటిషు యుద్ధనౌకలనుండి ఫిరంగులు పేల్చబడినవి

[illegible] ఇటలీ విమానాలు బ్రిటిషువారి ప్రదేశాలపైనను బ్రిటిషు విమానాలు ఇటలీవారి ప్రదేశాలమీదను దాడిచేసి బాంబులు వేయుచున్నవి

అయోనియా సముద్రంలో ఒక బ్రిటిషు జలాంతర్గామి కాక ఒకఇటలీ డిస్ట్రాయరును ముంచివేసినది,

ఈజిప్టులో ౩౦౦౦ మంది ఇటాలియులను అరెస్టుచేసినట్లు గతసంచికలో వార్తవచ్చియుండెను అసంఖ్యాతప్పనియు కొద్దిమందియాత్రమే అరెస్టుచేయబడిరనియు ఈజిప్టు అధికారులను చున్నారు

కడపటి వార్తలు

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad-Dn, Editor S Prathapa Reddy B A B L